RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం




www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతలరమకృష్ణ సంపుటి : 11 సంచిక : 418 శనివారం, జూలై 20, 2024. పేజీలు - 8 వెల : 3/-



# వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

### - జిల్లా పర్యటనలో మంత్రులు

### తుమమల, పొన్నం, శ్రీధర్ బాబు

**పెద్దపల్లి,జూలై19 :** గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాల ర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడ తారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగు తుందన్నారు. ఆయిల్ ఫామ్ కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పోగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. 2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## 8కోట్ల ఉద్యోగాల సృష్టి..

# మరో ట్రాష్

### - ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే మండిపాటు



**న్యూఢిల్లీ,జూలై19:** ఎనిమిది కోట్ల ఉద్యోగాలు సృష్టించామన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీ 'ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధం చెప్పడం' ద్వారా యువత 'పుండుపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే ఆరోపించారు. గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడం నిరుద్యోగితపై తప్పుడు కథనాలు వ్యాప్తి చేసేవారి నోళ్లు 'మూతపడ్డాయి' అని ప్రధాని మోడీ క్రితం వారం ఉద్ఘాటించిన నేపథ్యంలో ఖర్గే ఈ విమర్శ చేశారు. ఉపాధి కల్పనపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రధాని ఉటంకిస్తూ, ఎన్‌డిఎ ప్రభుత్వం సుస్థిరత, వృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని నొక్కిచెప్పారు.

## గ్రూప్-2 పరీక్షలు

# వాయిదా

### - ఆగస్ట్ నుంచి డిసెంబర్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం



**హైదరాబాద్,జూలై19 :** గ్రూప్-2 పరీక్షలను తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది. డీఎస్సీ పరీక్షలు జులై 18నుంచి ఆగస్టు 5వరకు ఉండటం వెంటనే గ్రూప్-2పరీక్షలు ఉండడంతో అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడించనున్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్

# పాఠశాలల ఏర్పాటు

### - భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ

### - అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్,జూలై19 :** రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.



# హైడ్రా ఛైర్మన్‌గా సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై19 :** ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు,విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా( హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్) ఛైర్మన్‌గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించనున్నారు. సభ్యులుగా రెవెన్యూ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి ,హైదరాబాద్ మంత్రులు వీరితో పాటు సీఎస్, డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీ జీహెచ్ఎంసీ మేయర్ ఉండనున్నారు. ఈ మేరకు పరభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ వరకు ఆస్తుల పరిరక్షణ, విప్తతు సంరక్షణపై పనిచేయనుంది హైడ్రా.

హైదరాబాద్ డిజా స్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా)ను బలమైన వ్యవస్థగా తీర్చిది ద్దాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశి ంచారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇంతకుముందు ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగం పేరును హైడ్రాగా మార్చి కీలక బాధ్యతలు అప్ప గించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలను కాపాడుతూ అక్రమ నిర్మాణాలకు చెక్‌పెట్టేందుకు హైడ్రా పనిచేస్తుంది.

## తెలంగాణలో పలు జిల్లాల్లో

# భారీగా వానలు

**హైదరాబాద్ :** తీవ్ర అల్పపీడనం వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతంలో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 24 గంటల్లో ఒడిశాలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొంది. వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, తెలంగాణపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రకటించింది. విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య, తూర్పు జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.



## వచ్చే మూడేళ్లలో పాఠశాలల

# మరింత బలోపేతం

### - ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**హైదరాబాద్,జూలై19 :** వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ ప్లేస్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంగన్‌వాడీల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు. నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించాలి. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రభుత్వ, సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



# మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్

**న్యూయార్క్,జూలై19 :**మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్ కావటంతో.. ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్ పడింది. అమెరికా, ఆస్ట్రేలియాల్లో దేశాల్లో ఎక్కడి విమానాలు అక్కడే ఆగిపోగా.. ఇండియాలో మాత్రం కొన్ని ఎయిర్ పోర్టుల్లో టికెట్ల బుకింగ్ కాకపోవటం వంటి సమస్యలు తలెత్తాయి. కంప్యూటర్లలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆపరేటింగ్ చేసే అన్ని కంపెనీల్లో ఇదే సమస్య తలెత్తింది. మైక్రోసాఫ్ట్ సేవలకు అంతరాయం కలిగింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ క్రౌడ్ స్ట్రైక్ సమస్య ఏర్పడింది. దీంతో మైక్రోసాఫ్ట్ కు సంబంధించిన పలు సేవలు నిలిచిపోయాయి. ఫలితంగా పలు సాఫ్ట్ వేర్ సంస్థలతోపాటు బ్యాంకులు, విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఇండియాలో కూడా సమస్య ఏర్పడింది. ఇండియా కు చెందిన పలు ఎయిర్ లైన్స్ ఇండిగో, ఆకాశ, స్పైస్ జెట్ విమానాలు ఉదయం 10.45 గంటల నుంచి నిలిచిపోయాయి.

# 4ఏళ్లకు తీర్పు కోర్టు తీర్పు



**జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన 2020ఎన్నికల్లో చౌదరి కులానికి చెందిన బూరం శైలజ అనే మహిళ బీసీ జనరల్ స్థానం (10'వార్డు)లో పోటీచేసి గెలుపొందారు. రెండో స్థానంలో ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి నరసింహారాజు జిల్లా కోర్టును ఆశ్రయించాడు. 4ఏళ్ల తరువాత న్యాయస్థానం నరసింహ రాజును ఎన్నికలో విజేతగా ఎంపిక చేశారు. న్యాయాధికారి ఇచ్చిన జడ్జిమెంట్ కాపీని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ అందజేశారు.

# వనమహోత్సవం లో ఎక్సైజ్ అధికారులు

### లింగాపూర్ గ్రామంలో ఈత వనం



**హత్నూర,వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహేశ్ గౌడ్ చెందిన స్వంత భూమి లో 300 ఈత ,మరియు ఖర్జూర మొక్కలు అందోల్ ఎక్సైజ్ అధికారులు పాల్గొని నాటడం జరిగింది.

# కార్మికుల శాంతియుత ధర్నా కు మద్దతుగా నిలిచిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**-కార్మికులకు న్యాయం జరిగే దాకా అండగా ఉంటా వాళ్లకు న్యాయం చేయడమే నా లక్ష్యం:**



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడ "వివిన్ డ్రగ్స్" పరిశ్రమలో పనిచేసినా 300 మంది కార్మికులకీ గత 8 నెలలుగా వేతనాలు చెల్లించలేని పరిశ్రమ యాజమాన్యం అకస్మాత్తుగా మమ్మల్ని విధుల నుండి తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడ్డాం అంటున్న కార్మికులు,పెండింగులో ఉన్న వేతనాలు చెల్లిచాలంటూ పరిశ్రమ ప్లాంట్ పైకిక్కి,యాజమాన్యం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలుపుతున్న కార్మికులు, వేతనాలు ఇవ్వని యెడల ఇక్కడినుండే ఆత్మహత్య చేసుకుంటాం అంటున్న కార్మికులు,పరిశ్రమ నష్టాల్లో ఉంది,వేతనాలు చెల్లిచలేని పరిస్థితిలో ఉంది అంటున్నా పరిశ్రమ యాజమాన్యం. ఈరోజు కార్మికుల శాంతియుత ధర్నాకు మద్దతు తెలిపిన బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, ఈ కార్యక్రమంలో అనిల్, జగన్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు..

# ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



**మెదక్,వాస్తవం తెలంగాణ న్యూస్ ప్రతినిధి ఆంజనేయులు:**మెదక్ జిల్లా ఎస్పీ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉదయ్ కుమార్ రెడ్డి ని శుక్రవారం మెదక్ జర్నలిస్టులు జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిసి విషెస్ చెప్పారు.మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు జిల్లా ఎస్పీ ని కలిసి సత్కరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి కృషిచేయాలనీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమం లో మెదక్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా చారి, సలహాదారు సురేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రియాజ్ సీనియర్ జర్నలిస్టులు ఫారుక్,నాగరాజు నీలం,నాగరాజు శర్మ,లక్ష్మి నారాయణ, ఖయ్యుమ్, రహమద్ నాయకులు రామకృష్ణ,భువన్, శ్రీనివాస్, అంజగౌడ్, రఘు, గిరి, సర్దార్, పస్సీ,భువన్, రాఘవులు,యూసుఫ్,కృషమూర్తి, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపుర్ ప్రభుత్వ పాఠశాలలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పురపాలక పరిధిలోనీ అల్లాపుర్ ప్రాథమిక పాఠశాలలో జి.యం.అర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, చార్ట్స్, స్టేషనరీ సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్ర్యమానికి జి.యం.అర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ హైవే సంస్థ ప్రతినిధులు వెంకటరమణ , ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్ రావు, ప్రవీణ్, సతీష్ పట్నాయక్ ముఖ్య అతిధులుగా విచ్చేసి విద్యార్దులకు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ అన్నీ దానాలలో కల్ల విద్య దానం గొప్పదని, ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఎప్పుడు అండగా వుంటది అని తెలిపారు. జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ లిహెూల్డ్ దా గివింగ్ ఫ్లాగ్ హైహ్ కార్యక్రమంలో భాగంగా జూలై 15 నుండి ఆగస్టు 15 వరకు జి.యం.అర్ సంస్థ సామాజిక బాధ్యతలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పెద విద్యార్దులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జి.యం.అర్ సంస్థ ప్రతినిధులు వెంకటరమణ , ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్ రావు, ప్రవీణ్, సతీష్ పట్నాయక్, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు సంధ్యారాణి, పద్మావతి, జయంతి, జ్యోతి, ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, వాలంటీర్స్ జ్యోతి, పొచలు, మాధవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి :- పాతూరు వెంకటస్వామి గౌడ్

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు



**స్టేట్ న్యూస్ డెస్క్( వాస్తవ తెలంగాణ) అక్బర్ పేట భూంపల్లి :-** సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ పెద్ద పండగ వాతావరణం లో రైతులు జరుపుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో మే ఆరో తారీకు 2022లో శ్రీ రాహుల్ గాంధీ తెలంగాణ రైతాంగానికి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని అలాగే తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రణంగంలో శ్రీమతి సోనియా గాంధీ గారు 6 గ్యారంటీలో భాగంగా రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకారము తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఏడు నెలల కాలంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కేంద్రంలోని మన్మోహన్ సింగ్ సర్కారుకు దక్కిందని నేడు తిరిగి భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ చరిత్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, కేబినెట్ కు మరియు కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తానని 2014లో వాగ్దానం చేసి నాలుగు విడతలుగా 12000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అలాగే 2018లో మళ్లీ రుణమాఫీ చేస్తానని ఎలక్షన్ వస్తుందని 2023లో రుణమాఫీ గురించి 9000 కోట్లు మాఫీ చేసి కొంతమంది రైతులకే వర్తింపజేసి రైతులను ఆగం చేసి ఆత్మహ్యాల కు పాల్పడే టట్లు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని . తెలంగాణ రాష్ట్రం 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తోటి ఏర్పడితే రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణారాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయల్లో అప్పుల ఊబిలో నెట్టిన ఏడు నెలల లోపు రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన చరిత్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ క్యాబినెట్ కు దక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచులు పోతారం అనసూయ ప్రతాప్, మాజీ సర్పంచ్ మధు, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు చాట్లపల్లి బాల గౌడ్, కోనపురం బాలు యాదవ్, మండల నరసింహులు, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమట మల్లేశం, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, కోరంద రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, కడవెరుగు రమేష్, షేర్ పల్లి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్







**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యాసాగర్ రెడ్డి, భాస్కరా రెడ్డి, ఆదిలక్ష్మి, కళ్యాణి, షరీఫ్, మంగమ్మ, స్వప్న, విజయశ్రీ.. వారితోపాటు నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోమడుగు గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా దోమడుగు గ్రామంలో విద్యార్థులకు విద్యా బోధన నిర్వహిస్తూ.. వచ్చిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠశాల విద్యార్థులకు విద్యాబోధన నిర్వహించాలని కోరారు. తల్లిదండ్రులు సైతం ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజులకు బానిసలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు హెచ్ఎం శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పర్యవేక్షణ



**జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తీ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నూతనంగా వేస్తున్న రోడ్డును మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పనుల్లో అవకతవకలు జరగకుండా నాణ్యతగా చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఏ ఈఈ కిష్టయ్య, సిబ్బంది ప్రశాంత్,కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులాన్ని బి సి - డి నుండి బిసి-ఎ లో కి చేర్చాలి



**వెల్దుర్తి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి ప్రేమ్ కుమార్:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నేడు తహాశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ముదిరాజ్ కులస్తులను బిసి ఏలో చేర్చాలని, షరతులు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ కులస్తులకు మత్సకార సొసైటీలో సభ్యత్వం కల్పించాలని, ప్రతి గ్రామంలో చేప పిల్లల పంపిణీ చేయాలని, కోరుతూ తహాశీల్దార్ తులసిరామ్ కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణా ముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లావెల్దుర్ధి మండలాధ్యక్షులు శెట్టి నర్సింలు ముదిరాజ్ అద్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండప్రకాష్ ముదిరాజ్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ముదిరాజుల సమస్యల పైన తాసిల్దారిగారికి మెమోరాండం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ప్యాట స్వామి ముదిరాజ్.జిల్లా ప్రధాన కార్యదర్శి బండి గోపాల కృష ముదిరాజ్ .కార్య దర్శి తోట నరన్న ముదిరాజ్ మసాయిపేట్ మండలాధ్యక్షులు బీసా శ్రీను ముదిరాజ్.పొచ్చన్న ముదిరాజ్ .నర్సింలు ముదిరాజ్ లు పాల్గొన్నారు

# వివిన్ పరిశ్రమ ముందు కార్మికుల నిరసన



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** పెండింగ్లో ఉన్న 8 నెలల వేతనాలు చెల్లించాలని కోరుతూ జిన్నారం మండలం గడ్డపోతారం పరిధిలోని వివిన్ పరిశ్రమ ముందు కార్మికులు కుటుంబ సభ్యులతో శుక్రవారం నిరసన తెలిపారు. పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాన్ని తెలుపుతామని కార్మికులు తెలిపారు. వేతనాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# బైకులపైకి దూసుకెళ్లిన లారీ



**మెదక్,నిజాంపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:** మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో టిప్పర్ లారీ బీభత్సం సృష్టించింది. రామాయంపేట నుంచి నిజాంపేట వైపు వెళ్తున్న టిప్పర్ లారీ డ్రైవర్ అజాగ్రత్తతో నడపడంతో అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. దీంతో రోడ్డుపై ఉన్న రెండు ద్విచక్ర వాహనాలపైకి వెళ్లగా ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పాఠశాలల్లో వన మహోత్సవం



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.** సంగారెడ్డి లోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో వనమోత్సవంలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాశ్రీన్ ఫాతిమా మాట్లాడుతూ, నాటిన మొక్కలను కాపాడుకునేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు దత్తత తీసుకోవాలని సూచించారు. నాటగానే మొక్కలు మొలవై కాబట్టి వాటిని సంరక్షించే బాధ్యత ఉపాధ్యాయులకు పిల్లలకు ఉంటుందని ముస్లిం ఫాతిమా తెలిపారు. మొక్కలకు తగిన పోషకాలు ఎండాకాలంలో నీటిని సమృద్ధిగా ఉంటే మొక్కలు మంచిగా పెరుగుతాయని ఆమె సూచించారు ఉపాధ్యాయులు కూడా అందరూ సహకరించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొని మొక్కలను నాటినారు.

# రైతులను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం:**రుణమాఫీ పేరుతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ ఆయాయంలో మొదటి విడతలోనే రైతు రుణమాఫీ 35 లక్షల మందికి 17వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చెల్లించింది అన్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ నేతల ముఖాల్లోనే ఆనందం కనిపిస్తుందని, రైతుల ముఖాల్లో మాత్రం కనిపించడం లేదని చింతా ప్రభాకర్ తెలిపారు. రైతుబంధు చేయకుండా పింఛను ఇవ్వకుండా వికలాంగుల పెన్షన్ ఇవ్వకుండా షాది ముబారక్ చెక్కులు ఇవ్వకుండా 12000 ప్యాకేజీ ఇస్తామని అది ఇవ్వకుండా మహిళలకు తులం బంగారం ఇస్తామని అది ఇవ్వకుండా మోసపూరితాలు చెప్పి గద్దెక్కిన తర్వాత ఏదో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం. తొందరలోనే నిరాశ చెందుతుందని ఆయన తెలిపారు. ఎలక్షన్ టైం లో మేనిఫెస్టో ఉన్నాయి చెప్పినట్లు అన్ని అమలు చేస్తేనే ప్రభుత్వానికి ఉన్న లక్ష్యమని ఆయన తెలిపారు. ఏమి చేయకుండా ఒకటి ఒకటి చేసి సంబరాలు పండగలు చేసుకుంటే సరిపోదని ఆయన తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా రైతులకు 279.62 కోట్ల రుణమాఫీ



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం**

సంగారెడ్డి జిల్లాలో రైతు రుణమాఫీ కింద 48.970 కుటుంబాలకు చెందిన 51167 మంది రైతులకు 279.62 కోట్లను వారి వారి ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం తెలిపారు. లక్షరుణం తీసుకున్న వారికి మాత్రమే మొదటి విడత కింద రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు.. రైతులకు రుణమాఫీ సందేహాలు నువృత్తికి హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. రుణమాఫీ విషయంలో రైతులకు ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉన్న నివృతి చేసుకునేందుకు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతిశుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు. 08455-276456 నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సందేహాలను నివృత్తి చేస్తారని ఆమె పేర్కొన్నారు.

# సంగారెడ్డిలో పలు కాలనీలలో పర్యటించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి





**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధిమాణిక్యం:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని 25 వ వార్డు రిక్షా కాలనీలో శు క్రవారం కలెక్టర్ వల్లూరు క్రాంతి పర్యటించారు ఈ సందర్భంగా పరిశుభ్రత ర్యాలీ నిర్వహించారు వర్షాకాలం నేపథ్యంలో యాదవులు రాకుండా దూరంగా ఉండాలని స్థానికులను కలిసి అవగాహన కల్పిం చారు ఈ కార్యక్రమంలో డిఎంఓ గాయత్రీ దేవి స్థానికులు ఉన్నారు. అలాగే పలు కాలనీలలో వల్లూరు ప్రాంతీయ పర్యటించి ఇక్కడ పరిసరాలు ప్రాంతాలు ఇండ్ల మధ్య పరిశుభ్రమైన మురుగు కాలువలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ స్వచ్ఛతకు కాలం ప్రజలు సహకరిం చాలన్నారు ఎవరు ఇళ్ల మధ్య వారు ప్రాంతాన్ని శుభ్రం చేసుకోవాలని, మీటింగ్లో ఉండకుండా చూడాలన్నారు. అంటువ్యా ధులు ప్రబల కుండా ఉండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. డెడ్ క్రాక్ గ్రౌండ్ లో భాగంగా సంగారెడ్డి మున్సిపాలిటీలో శుక్రవారం కలెక్టర్ పర్యటించారు. సీజనల్ వ్యాధు ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్ళ ముందు నిల్వ ఉన్న నేటిని తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి కమిషనర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# రుణమాఫీ నేపథ్యంలో రైతులు సైబర్ నేరాలకు బలి కావద్దు



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్తులు ఏదో బ్యాంకు పేరిట వాట్సాప్ యాప్ ప్రొఫైల్ బ్యాంక్ పేరు మరియు పిక్చర్ బ్యాంక్ లోగో వాట్సాప్ యాప్ లో %ఖాౄఖ టఅశ్రీవం% పంపిస్తున్నారు, దీన్ని మనము యాక్సెప్ట్ చేస్తే మన వాట్సప్ యాప్ వాళ్ళ కంట్రోల్ లోకి వెళ్లి పోతుంది అంతేకాకుండా మన కాంటాక్ట్స్ లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్లనుంది, అంతేకాకుండా మన కాంట్రాక్ట్స్ లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసేజ్ పెళ్ళనుంది దీన్ని ద్వారా సైబర్ నేరస్తులు మన గూగుల్ పే ఫోన్ పే మరియు యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేడింగ్ లో ఉన్న టాపిక్ ద్వారా ఏపీకి ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు కాబట్టి అందరికీ మనవి చేసేది ఏమనంటే ఏదైనా యాప్ కి ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదు. మీ వాట్సాప్ పని చేయకపోతే వెంటనే ఇన్స్టాల్ చేసి రిపోర్ట్స్ ఆప్షన్ లో చేయండి ఎవరైనా ఏదైనా నేరానికి గురి అయితే వెంటనే ఇలాంటి ఆలస్యం చేయకుండా 1930 కి కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చేయండి అని నూకల వేణుగోపాల్ రెడ్డి డిఎస్పీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూచించారు.

# హత్నూర రైతులు పొలాల్లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం:** 2 లక్షల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. అతనూరు మండలం కేంద్రంలో రైతులు వినూత్నంగా పొలాలలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. చరిత్రత్మక నిర్ణయం తీసుకొని రైతుల కష్టాలు తీర్చిన నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. తమకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పలు మండలాలలో ఊర్లలో సీఎం రేవంత్ రెడ్డికి వివిధ రకాల పాలాభిషేకాలు చేయడం ఆదర్శనీయమని రైతులు వేడుకుంటున్నారు. దశబ్ద కాలంలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రైతులు పొగిడారు.

# ఛలో హైదరాబాద్ బయలుదేరిన అంగన్వాడీ కార్యకర్తలు

**-జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి**
**-రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి**
**-సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలి.**
**-కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి.**
**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు.**




**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ**//అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి హైదరాబాద్ బయలుదేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిలవధిగా సమ్మె చేశారని గుర్తు చేశారు. ఆ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకత్వంతో అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, ఐసిడిఎస్ మంత్రి సత్యవతి చర్చలు జరిగాయన్నారు. ఆసరా పెన్షన్ చెల్లిస్తామని, 65 సంవత్సరాల లోపు ఎవరైనా అంగన్వాడీ టీచర్స్ వర్తింపచేస్తామని, తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సి లో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన ఐదు శాతం ఐ ఆర్ అంగన్వాడి టీచర్ సిలబస్ కు వర్తింప చేస్తామని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్ లుగా చేస్తూ జీవో ఇస్తామని, సమ్మె కాలపు వేతనాలు చెల్లిస్తామని ప్రమాద బీమా రెండు లక్షలు ఇస్తామని, స్పష్టమైన హామీని ఇచ్చారన్నారు. మంత్రులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి మరియు అధికారులకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు తయారు చేసింది తప్ప, మిగతా హామీలు అమలు చేయలేదన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నష్టం కలిగించే పాత జీవో 10ని తెచ్చి అతి తక్కువ డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ రిటైర్మెంట్ చేయాలని నిర్ణయించిందన్నారు. 65 సంవత్సరాల నిండిన వారిని జూలై 1 నుంచి విధులనుండి తొలగించిందన్నారు. హెల్పర్లకు ఎస్ఎస్ సి నుండి ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న హెల్పర్ల బతుకులు ప్రభుత్వం మట్టి కొడుతుందన్నారు. అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ లు దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానం చేస్తామని ప్రభుత్వం చెప్తుందన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్కు అనేక హామీలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సమస్యలు పరిష్కారం చేయకపోగా, పైగా వ్యతిరేక విధానాలు వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. దీంతో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, జనబాయి, నాగరాణి, లత, శేషికల, స్వరూప, శ్యామల, యాదమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.


# అధికారల నిర్లక్ష్యం వల్లే విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**పుల్కల్,వాస్తవతెలంగాణ న్యూస్ రిపోర్టర్ రవికుమార్** :సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని రాయిపాడు గ్రామంలో కరెంటు తీగలు తగిలి ట్రాన్స్ఫారం వద్ద కరెంట్ షాక్ తో ఎద్దు మృతి చెందినట్లు జంగం అంజమ్మ తెలిపారు వివరాల ప్రకారం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఎద్దు మరణించిందని వారు ఆరోపించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెము వ్యవసాయ చేసుకోనిబ్రతుకే వారముమాఎద్దుచనిపోతే మేము ఎలా బతకాలి మా మంచి చేతివాడమే పోయిందని వారు .ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .విద్యుత్ ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని విద్యుత్ అధికారులు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఎద్దు మరణించడం జరిగిందని వారు అన్నారు .ఇకనైనా అధికారులు పట్టించుకోని ట్రాన్స్ఫారం వద్ద క్లీన్ ఆఫ్ జాలి చేసి కంచి వేయాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారు. కోరారు .అంతేకాకుండా ఎద్దు మరణించడంతో తీవ్ర నష్టం జరిగిందని కావున వారికి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సుమారు ఎద్దు విలువ 2 లక్ష రూపాయల వరకు ఉంటుందని వారు అన్నారు .అదేవిధంగా వ్యవసాయం పనులు చేసే సమయంలోనే ఈ కష్టాలు ఎదురయ్యాయని మీడియా ముందు వాళ్ళు బోరుమని ఏడ్చారు.

# రోమన్ హైలాండ్ మెన్స్ వేర్ షోరూమ్ ప్రారంభం



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మ ప్రధాన రహదారి ఇండియన్ బ్యాంక్ పక్కన రోమన్ హైలాండ్ ను మెన్స్ వేర్ షోరూమ్ ను మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మరియు గండి మైసమ్మ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ మహేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ యజమానులు కొలనుపాక అభిలాష్, దండిగల అజయ్ సింహరావు, కొండూరు కొండూరి వినయ్ కుమార్ మాట్లాడుతూ షోరూంను ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజలందరికీ తక్కువ ధరలకు ప్రతి ఒక్కదాని పైన 50 శాతం డిస్కౌంట్ వారం రోజులు పాటు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## కార్మికుల శాంతియుత ధర్నా కు మద్దతుగా నిలిచిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** కార్మికులకు న్యాయం జరిగే దాకా అండగా ఉంటా వాళ్లకు న్యాయం చేయడమే నా లక్ష్యం: జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడ "వివిన్ డ్రక్స్" పరిశ్రమలో పనిచేసినా 300 మంది కార్మికులకీ గత 8 నెలలుగా వేతనాలు చెల్లించలేని పరిశ్రమ యాజమాన్యం అకస్మాత్తుగా మమ్మల్ని విధుల నుండి తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడ్డాం అంటున్న కార్మికులు,పెండింగులో ఉన్న వేతనాలు చెల్లిచాలంటూ పరిశ్రమ ప్లాంట్ పైకిక్కి,యాజమాన్యం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలుపుతున్న కార్మికులు, వేతనాలు ఇవ్వని యెడల ఇక్కడినుండే ఆత్మహత్య చేసుకుంటాం అంటున్న కార్మికులు,పరిశ్రమ నష్టాల్లో ఉంది,వేతనాలు చెల్లిచలేని పరిస్థితిలో ఉంది అంటున్నా పరిశ్రమ యాజమాన్యం. శు క్రవారం కార్మికుల శాంతియుత ధర్నాకు మద్దతు తెలిపిన బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, ఈ కార్యక్రమంలో అనిల్, జగన్, సుదర్శన్, పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆరేగూడెం గ్రామ రైతులు




**వెల్దుర్తి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి ప్రేమ్ కుమార్:**

వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతన్నలకు పంట రుణాలు రెండు లక్షల వరకు రుణమాఫీ చెప్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు వరంగల్ వేదికగా వాగ్దానం చేశారు. నేడు లక్ష రూపాయల వరకు వున్న రుణాలు తెలంగాణ రాష్ట్రంలో 11.50 లక్షల కుటుంబాలకు రుణమాఫీ కావడంతో నర్సాపూర్ నియోజకవర్గం వెల్దుర్తి మండలం ఆరేగూడెం గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి గ్రామస్తుల పక్షాన రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కుస్తీ శేఖులు మాజీ ఉపసర్పంచ్ బాలమల్లయ్య సీనియర్ నాయకులు బొట్టే బాలేష్ కౌడే సత్తయ్య కుస్తీ నెల్లూరు చాకలి కుమార్ కౌడే బాబు కుస్తీ పోచయ్య ఎర్పుల సంజీవులు కుస్తీ సుదర్శన్ కుక్కల శంకరయ్య కౌడే బిక్షపతి గోషికొండ నర్సిములు కుస్తీ మల్లేష్ కుస్తీ ప్రశాంత్ బొట్టే శ్యామ్ శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ మండలం అధ్యక్షులు కుస్తీ రవితేజ,తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వెల్దుర్తి లో దొంగల బీభత్సం




**వెల్దుర్తి,వాస్తవ తెలంగాణ న్యూస్:**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం దొంగలు అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు తాళం ఇళ్లకు వెళ్లి ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారు రజియా బేగం ఇంట్లో అందాజ 7 తుల వెండి, మరియు 4000 రూపాయలు, మరియు ఎర్రోజీ నాగమణి గారి ఇంటిలో అందాజ 8000 రూపాయలు, మరియు కిష్టంగారి రాజయ్య ఇంట్లో అందాజ 8000 రూపాయలు ఎత్తుకెళ్లారు ఈ విషయమై వెల్దుర్తి ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ నిర్మాణానికై 140116/-విరాళం అందించిన మహిళా సంఘాలు

**చెన్నారావుపేట,19 జూలై**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దాతల సహకారంతో నిర్మాణ పనులు చేపట్టారు.గ్రామంలోని శ్రీరామాంజనేయ గ్రామైక్య సంఘం వి.ఓ.ఏ గ్రూపులోని 28 మహిళ సంఘాల సభ్యులు కలిసి ఒక లక్ష నలభై వేల నూటపదహార్లు,140116/- విరాళంగా దేవాలయానికి శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో దేవాలయ పూజారికి అందించారు.గుడి నిర్మాణం పూర్తిస్థాయిలో విరాళాలతో నిర్మాణం ప్రారంభమైందని,గ్రామానికి చెందిన మరియు వివిధ గ్రామాల ప్రజలు కూడా గుడి నిర్మాణానికి విరాళాలు అందిస్తున్నారని,ఇప్పటివరకు విరాళాలు అందించి గుడి నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్క దాతకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం తప్పకుండా కలుగుతుందని,ఇంకా పూర్తిస్థాయిలో గుడి నిర్మాణం కొరకు దాతలను ఆహ్వానిస్తున్నామని దేవాలయ పూజారి శివకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏ హైమ, అధ్యక్షురాలు రమ, కార్యదర్శి లక్ష్మీగ, ఉపాధ్యక్షురాలు ప్రతిభ, కోశాధికారి నజీమా, సహాయ కార్యదర్శి నాగమణి, 28 మహిళ సంఘాల సభ్యురాల్లు పాల్గొన్నారు.

## పూజా ఖేద్కర్‌పై కేసు.. ఐఏఎస్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేసేందుకు యూపీఎస్సీ చర్యలు



**న్యూఢిల్లీ:** సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అంగవైకల్యం సర్టిఫికెట్లను ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలున్న ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్‌పై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) శుక్రవారం కేసు నమోదు చేసింది. అలాగే సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ 2022కు సంబంధించి ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేసేందుకు, భవిష్యత్తు పరీక్షల నుంచి కూడా ఆమెను డిబార్ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు షోకాజ్ నోటీసును పూజా ఖేద్కర్‌కు జారీ చేసింది.కాగా, ట్రైనీ ఐఏఎస్ అధికారిణి పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ దుష్ప్రవర్తన, ఆమెపై వచ్చిన ఆరోపణలపై వివరణాత్మక, సమగ్ర దర్యాప్తు నిర్వహించినట్లు యూపీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆమె తన పేరు, తండ్రి, తల్లి పేరు, ఫొటో, సంతకం, ఈమెయిల్ ఐడి, మొబైల్ నంబర్, చిరునామాను మార్చడం, నకిలీ గుర్తింపు వంటివి మోసపూరితంగా పొందినట్లు విచారణలో గుర్తించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో పూజా ఖేద్కర్‌పై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌తో సహా పలు చర్యలను చేపట్టినట్లు వెల్లడించింది. రాజ్యాంగ నిబద్ధత, ఉన్నతమైన విశ్వాసం, విశ్వసనీయతకు నిస్సందేహంగా కట్టుబడి ఉన్నట్లు వివరించింది.

## ఆర్థిక శాఖలో పని విభజన..

### స్పెషల్ సీఎస్ రామకృష్ణారావుకు పని భారం తగ్గింపు..!



**హైదరాబాద్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహణలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక శాఖలో పని విభజన చేశారు. ఈ శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావుకు ప్రభుత్వం పనిభారం తగ్గించింది. గత కొంతకాలంగా రామకృష్ణారావు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే సందీప్ కుమార్ సుల్తానీయా, కృష్ణ భాస్కర్‌లకు పలు సబ్జెక్టులను సీఎస్ కేటాయించారు.సందీప్ కుమార్ సుల్తానీయాకు అప్పగించిన విభాగాలు రెవెన్యూ, హెూమ్, పంచాయతీరాజ్, హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఎస్సీ డెవలప్‌మెంట్, డైరెక్టరేట్ ఆఫ్ ట్రెజరిస్ అండ్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్ ఆఫీస్, డైరెక్టరేట్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్కృష్ణ భాస్కర్‌కు అప్పగించిన విభాగాలు ఫైనాన్స్ కమిషన్, ఓపీ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్, ప్రాజెక్టు డైరెక్టరేట్ ఆఫ్ డీబీటి స్కీం, ట్రాన్స్‌పోర్ట్, ఆర్ అండ్ బీ, ఐ అండ్ పీఆర్, ఎండోమెంట్, ఎన్విరాన్‌మెంట్, సైన్స్ అండ్ టెక్నాలజీ, హౌజింగ్, ఎనర్జీ, ఇండస్ట్రీస్, ఐటీ.


## మహబూబ్‌నగర్ జిల్లాలో నల్లబెల్లం పెట్టివేత.. ఇద్దరు అరెస్ట్



**మహబూబ్‌నగర్ :** నాటుసారా తయారీకి ఉపయోగించే నిషేధిత నల్లబెల్లాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటక నుంచి ఇద్దరు వ్యక్తులు చాల కాలంగా నాగర్ కర్నూల్, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు నాటుసారాకు వినియోగించే బెల్లం, పటికను సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు మేరకు శుక్రవారం మహబూబ్‌నగర్ బ్కెపాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ మేరకు కర్ణాటక నుంచి వచ్చిన వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా ఓ వాహనంలో 15 క్వింటాళ్ల బెల్లం, 40 కిలోల పటిక, నాలుగు లీటర్ల నాటు సారాను పట్టుకున్నారు. మూడు జిల్లాలకు బెల్లాన్ని సరఫరా చేస్తున్న గొల్ల రవి ఉపేంద్ర చారిలని అరెస్ట్ చేశారు. పట్టుబడిన బెల్లం విలువ సుమారు రూ.8.60లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. బెల్లం సరఫరాదారులను పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వీబీకమలహాసన్ రెడ్డి అభినందించారు.

## ఏపీలో విస్తారంగా వర్షాలు.. పోలవరం ప్రాజెక్టు వద్ద భారీగా పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

**అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద భారీగా గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువ నీటి మట్టం వద్ద 29 మీటర్లు, దిగువ నీటిమట్టం వద్ద 19.16 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్ నీటి మట్టం 29.15 మీటర్లు, దిగుగవ కాఫర్ డ్యామ్ నీటి మట్టం 18.70 మీటర్ల వరకు నీరు వచ్చి చేరింది. స్పిల్ వే నుంచి అధికారులు 3.50 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అశ్వారావుపేట వాగు, పడమటి వాగు, 20 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాజమహేంద్రవరం, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లో భారీగా వర్షం పడింది. మండపేట, కొత్తపేట, పి. గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో వర్షం కురిసింది. తూర్పుగోదావరి జిల్లాలో 7 వేల ఎకరాల్లోని వరినాట్లు, నారుమళ్లు నీటమునిగాయి.రాజమహేంద్రవరం వద్ద గోదావరి వరద ఉధృతి కొనసాగుతుంది. ధవళేశ్వర కాటన్ బ్యారేజ్ వద్ద 10.8 అడుగుల మట్టం వరకు నీరు వచ్చి చేరింది . సముద్రంలోకి 3.50 లక్షల క్యూసెక్కులకు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కోనసీమ జిల్లా గోదావరి వరద ఉధృతి కారణంగా పంటు ప్రయాణాన్ని అధికారులు నిలిపివేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో జిల్లా కలెక్టర్ అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

## రాష్ట్రంలో హింస పెరిగిందని కేంద్రానికి జగన్ లేఖ.. మండిపడ్డ పురంధేశ్వరి

**హైదరాబాద్ :**వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఎంపీ, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కౌంటరిచ్చారు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వైఎస్ జగన్ కోరడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జరిగిన ఘోరాలపై నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఎందుకు స్పందించలేదని నిలదీశారు. కేంద్రానికి లేఖ రాసిన వాళ్లు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.గత ఐదేళ్లలో వైసీపీ అరాచక పాలన కొనసాగిందని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ఆ విషయాన్ని ఇంకా ప్ర జలు మరిచిపోలేదని తెలిపారు. తన అక్క మీద దౌర్జన్యం చేస్తున్నారని అడిగితే 16 ఏళ్ల అమ్మా యిని కిరాతకంగా చంపేశారని.. దీనిపై స్పందించలేదని అన్నారు. ఉత్తరాంధ్రలో ఆక్సిజన్ కొరత ఉందని కరోనా సమయంలో ఓ డాక్టర్ ప్రశ్నిస్తే అతన్ని తీవ్ర ఇబ్బందులు పెట్టారని తెలిపారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి వెళ్లిన అభ్యర్థుల చేతుల్లో ఉన్న నామినేషన్ పత్రాలను చింపేశారని చెప్పారు. నెల్లూరులో కత్తులతో ఓ మహిళా కార్యకర్తను గాయపరిచారని అన్నారు. లేఖ రాయడం కాదు.. గుండెలపై చేయి వేసుకుని వైఎస్ జగన్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

# స్తంభించిన మైక్రోసాఫ్ట్ సేవలు..

## అడ్వైజరీ జారీ చేసిన కేంద్రం..!

**హైదరాబాద్ :**ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ విండోస్ సేవలకు అంతరాయం కలుగుతున్నది. పలు కంప్యూటర్లలో విండోస్-11, విండోస్-10 ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ప్రధానంగా మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సర్వీస్‌తో నడిచే కంప్యూటర్లు, లాప్‌టాప్‌లలో బ్లూ స్క్రీన్ ఎర్రర్ వస్తున్నది. భారత్ సహా అమెరికా, ఆస్ట్రేలియాతో పలు దేశాల్లో ఈ సమస్య ఉత్పన్నమైంది. ఈ ఎర్రర్ కారణంగా అంతర్జాతీయ స్థాయిలో విమానాలు, బ్యాంకులు, స్టోరేజీ మీడియా సేవలకు అంతరాయం కలుగుతున్నది. ఈ క్రమంలో భారత్‌లో విమాన సర్వీసుల్లో అంతరాయం కలుగుతున్నది. ఇండిగో, స్పైస్‌జెట్, విస్తారా, ఎయిర్ ఇండియా,

ఆకాశ ఎయిర్‌లైన్స్ సేవలు స్తంభించాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే, స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ నిలిచిపోయింది.ఈ క్రమంలో కేంద్రం అడ్వైజరీ జారీ చేసింది. భారత ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ అడ్వైజరీలో ఇటీవల మైక్రోసాఫ్ట్ క్రౌడ్‌స్ట్రయిక్ ఏజెంట్ ఫాల్కన్ సెన్సార్ కోసం అప్‌డేట్‌ను విడుదల చేసిందని పేర్కొంది. ఆ అప్‌డేట్ కారణంగా సమస్య ఏర్పడిందని %జజు=ు-×అ% తెలిపింది. దీని కారణంగా చాలా వ్యవస్థలు స్తంభించినట్లుగా పేర్కొంది. అలాగే, యూఏఈకి చెందిన సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ సైతం పౌరులకు అడ్వైజరీ జారీ చేసింది. మెరుగైన భద్రత కోసం గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌ను అప్‌డేట్ చేయాలని సూచించింది. గూగుల్ విడుదల చేసిన కొత్త క్రోమ్ అప్‌డేట్ ఇన్‌స్టాల్ ఇన్‌స్టాల్ చేయాలని చెప్పింది.




# తెలంగాణ గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా

## డిసెంబర్ లో పరీక్షలు

**హైదరాబాద్ :**తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షలు వాయిదా పడ్డాయి. తిరిగి ఈ పరీక్షలను డిసెంబరులో నిర్వహించనున్నారు.గ్రూప్-2 ఎగ్జామ్ వాయిదా డీఎస్సీ పరీక్షలతో పాటు నిరుద్యోగుల ఆందోళనల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసింది. ఈ పరీక్షలను డిసెం బరులో నిర్వహించనుంది. తేదీలను త్వరలోనే ప్రకటించనుంది. ముందుగా నిర్ణయి ంచిన షెడ్యూల్ ప్రకారంఆగస్ట్ 7, 8 తేదీల్లో ఈ పరీక్షలు జరగాల్సి ఉంది.నిరుద్యోగుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో గురువారం పలువురు అభ్యర్థులతో ప్రభుత్వంలో ఉన్న కొందరు నేతలు చర్చలు జరిపారు. ఆ విషయాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే వాయిదా ప్రకటన వెలువడినట్లు సమాచారం.గతేడాది నోటిఫికేషన్ ఆపై వాయిదాలుమొత్తం 783 పోస్టులతో టీఎస్‌పీఎస్సీ గతేడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీ చేసింది. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16వరకు దరఖాస్తులు స్వీకరించింది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు.తొలుత గతేడాది ఆగస్టు 29, 30న గ్రూప్-2 పరీక్ష నిర్వహిస్తామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. వరుసగా గ్రూప్-1, 4 పరీక్షలు,




గురుకుల నియామక పరీక్షలతో పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యేందుకు సమయం లేనందున గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ మేరకు పరీక్షలను నవంబరు 2, 3 తేదీలకు రీషెడ్యూలు చేసింది కమిషన్.నవంబరు 3 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో కమిషన్ ఈ పరీక్షలను మళ్లీ 2024 జనవరి 6, 7 తేదీలకు రీషెడ్యూలు చేసింది టీఎస్పీఎస్సీ. కానీ రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో మళ్లీ కొత్త తేదీలను ప్రకటించారు. ఇందులో భాగంగా ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఉంటాయని మార్చి నెలలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరోసారి ప్రకటన చేసింది.ప్రస్తుతం రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలు నడుస్తున్నాయి. ఈ పరీక్షలు పూర్తి అయిన వెంటనే గ్రూప్ 2 పరీక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమకు కొంత గడువు కావాలని నిరుద్యోగులు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు. అంతేకాకుండా పోస్టుల సంఖ్యను కూడా పెంచాలని కోరుతున్నారు. ఇదే విషయంపై ఇటీవలే టీజీపీఎస్సీని కూడా ముట్టడించేందుకు యత్నించారు.తాజా పరిస్థితుల నేపథ్యంలో డీఎస్సీ పరీక్షలపై వెనక్కి తగ్గని ప్రభుత్వం గ్రూప్ 2 విషయంలో మాత్రం నిర్ణయం తీసుకుంది. పరీక్షల నిర్వహణను డిసెంబర్ కు వాయిదా వేసింది. దీంతో గ్రూప్ 2 అభ్యర్థులకు గడువు దొరికినట్లు అయింది. అయితే పోస్టుల సంఖ్యను పెంచుతారా..? లేదా ప్రస్తుతం ఉన్న పోస్టులతోనే ముందుకెళ్తారా అన్న దానిపై క్లారిటీ రావాల్సి ఉందికొనసాగుతున్న డీఎస్సీ పరీక్షలుమరోవైపు తెలంగాణలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న డిఎస్సీ పరీక్షలు గురువారం జూలై 18 నుంచి ప్రారంభం అయ్యాయి. ఆన్లైన్‌లో పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 11,062 పోస్టుల భర్తీకి 2.79 లక్షల దరఖాస్తులు అందాయి.

# తెలంగాణ ఎంసెట్ ప్రవేశాలు - కాసేపట్లో ఇంజినీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు, ఇదిగో లింక్..!




**హైదరాబాద్ :**తెలంగాణలో ఇంజినీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఫస్ట్ ఫేజ్ లో వెబ్ ఆప్షన్లు పూర్తి చేసిన వారికి కాసేపట్లో సీట్లను కేటాయించనున్నారు.తెలంగాణ ఇంజినీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు తెలంగాణలో ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. ఫస్ట్ ఫేజ్ లో భాగంగా ఇప్పటికే ధ్రువపత్రాల పరిశీలనతో పాటు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్న వారికి శుక్రవారం(ఇవాళ) సీట్లను కేటాయించనున్నారు. విద్యార్థులు సీట్లు పొందే కాలేజీ సీట్ల వివరాలను లింక్ పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు.అలాట్ మెంట్ ఇలా చెక్ చేసుకోండి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం వెబ్ ఆప్షన్లు ఎంచుకున్న అభ్యర్థులు వెబ్ సైట్ లోకి వెళ్లాలి.ఫస్ట్ ఫేజ్ సీట్ అలాట్ మెంట్ ఆప్షన్ పై క్లిక్ చేయాలి.ఇక్కడ మీ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ తో పాటు పుట్టిన తేదీ వివరాలను ఎంట్రీ చేయాలి.సబ్మిట్ బటన్ పై నొక్కితే మీరు సీటు పొందిన కాలేజీ వివరాలు డిస్ ప్లే అవుతాయి.ప్రింట్ లేదా డౌన్లోడ్ ఆప్షన్ పై నొక్కి కాపీని పొందవచ్చు.జూలై 26 నుంచి సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ జులై 26వ తేదీ నుంచి ఇంజినీరింగ్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ప్రక్రియ షురూ కానుంది. జులై 27న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుంది. జులై 27, 28 తేదీల్లో రెండో విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జులై 31వ తేదీన రెండో విడత సీట్ల కేటాయింపు ఉంటుందని అధికారులు తెలిపారు.ఆగస్టు 8 నుంచి మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆగస్టు 9వ తేదీన ధ్రువపత్రాల పరిశీలన ఉంటుంది. ఆగస్టు 9, 10 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఆగస్టు 13న సీట్ల కేటాయింపు ఉండగా ఆగస్టు 21 నుంచి కన్వీనర్ కోటా ఇంటర్నల్ స్లైడింగ్‌కు ఛాన్స్ ఉంటుందని అధికారులు వివరించారు. ఆగస్టు 22 వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్ తో పాటు 26వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆగస్టు 27, 28 తేదీల్లో కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 28న స్పాట్ అడ్మిషన్ల గైడ్స్ లైన్స్ విడుదల కానున్నాయి. ఈసారి తెలంగాణ ఈఏపీసెట్ పరీక్షలో చూస్తే అగ్రికల్చర్ , ఫార్మ విబాగాలకు 91633 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 91.24 శాతం మంది పరీక్ష రాశారు. కాగా ఇంజనీరింగ్ విభాగంలో 2 లక్షల 40వేల 618 మంది పరీక్ష రాశారు. ఈసారి మొత్తం 3 లక్షల 32 వేల 251 మంది విద్యార్థులు ఎగ్జామ్స్ రాశారు.అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో పురుషులు 88.25 శాతం ఉత్తీర్ణత సాధించగా, మహిళలు 90.18 శాతం క్వాలిఫై అయ్యారు. మొత్తం 89.66 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక ఇంజనీరింగ్ స్ట్రీమ్ లో అబ్బాయిలు. 74.38 శాతం క్వాలిఫై అయ్యారు, అలాగే అమ్మాయిలు 75.85 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 89.66 శాతం ఉత్తీర్ణత సాధించారు.తెలంగాణ ఎంసెట్( ఈఏపీసెట్) పరీక్ష రాసిన అభ్యర్థులు వెబ్ సైట్లోకి వెళ్లాలి. 2024 లింక్ పై క్లిక్ చేయాలి.

# ఐపీఎల్?లోకి అదానీ ఎంట్రీ! గుజరాత్? టైటాన్స్?లో భారీ ధరకు వాటా కొనుగోలు?

**హైదరాబాద్ :**ఐపీఎల్ జట్టు గుజరాత్ టైటాన్స్‌లో మెజారిటీ వాటాను కొనుగోలు చేయడానికి అదానీ గ్రూప్, టొరెంట్ గ్రూప్ సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్‌తో చర్చలు జరుపుతున్నాయి. సీవీసీ క్యాపిటల్ పార్టనర్స్ మైనారిటీ హెూల్డింగ్‌ను నిలుపుకోవచ్చు.ఐపీఎల్‌లోకి అదానీ ఎంట్రీ!ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) లో జట్టు దక్కించుకోవాలన్న గౌతమ్ అదానీ కల నెరవేరబోతున్నట్టు తెలుస్తోంది! గుజరాత్ టైటాన్స్ నియంత్రణ వాటాను కొనుగోలు చేయడానికి అదానీ గ్రూప్, టొరెంట్ గ్రూప్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్‌తో చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది.సీవీసీ క్యాపిటల్ పార్టనర్స్ ఐపీఎల్ జట్టులో మెజారిటీ వాటాను విక్రయించి మైనారిటీ హెూల్డింగ్‌ని నిలుపుకోవాలని చూస్తున్నట్టు ఎకనామిక్ టైమ్స్ నివేదిక తెలిపింది.కొత్త జట్లు వాటాలు విక్రయించకుండా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిరోధించే లాక్-ఇన్ పీరియడ్ 2025 ఫిబ్రవరితో ముగియనుంది. ఈ నేపథ్యంలో గుజరాత్ టైటాన్స్‌పై అదానీ గ్రూప్? ఆసక్తిగా ఉన్నట్టు వార్తలు బయటకి వచ్చాయి.

# ఓరుగల్లులో భారీ వర్షాలు... ఉప్పొంగిన బొగత జలపాతం, పర్యాటకులకు నో ఎంట్రీ!



**హైదరాబాద్ :**ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. మరోవైపు ములుగు జిల్లాలోని బొగతా జలపాతానికి వరద నీరు పోటెత్తింది. దీంతో పర్యాటకులను అనుమతించటం లేదు.బొగతా జలపాతంఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో తెలంగాణ నయాగార పిలుచుకునే ములుగు జిల్లాలోని బొగత జలపాతానికి వరద నీరు పోటెత్తింది. ములుగు జిల్లాతో పాటు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో పైనుంచి వచ్చే వరదతో జలపాతం ఉప్పొంగుతోంది. చూపరులకు కనుల విందు చేస్తోంది.దీంతో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు బొగత సందర్శనకు వస్తుండగా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. బోగత జలపాతం వద్ద నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు. దీంతో దూర ప్రాంతాల నుంచి వస్తున్న సందర్శకులు నిరాశతో వెనుదిరుగుతుండగా, ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని అక్కడి అధికారులు కోరుతున్నారు. పర్యాటకులకు నో ఎంట్రీ%బోగత వాటర్ ఫాల్స్ కు ఎగువన ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో ములుగు జిల్లాలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఆ వరద నీరు కాస్త బోగతకు పోటెత్తుతుండటంతో జలపాతం వద్ద ఉధృతి పెరుగుతోంది. ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తుండటంతో అధికారులు బోగత సందర్శనను నిలిపి వేశారు. శుక్రవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటం, దాంతో జలపాతానికి మరింత వరద చేరే ఛాన్స్ ఉండంతో అటవీ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వరద పోటెత్తడం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని అటవీశాఖ సిబ్బంది, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ మేరకు వరద, లోతట్టు ప్రాంతాలకు ప్రజలు ఎవరూ వెళ్లకూడదని ములుగు జిల్లా వాజేడు పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పర్యాటకులకు వర్షాలు తగ్గేంత వరకు బోగత వద్దకు ఎంట్రీ ఉండదని స్పష్టం చేశారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఓపెన్ కాస్ట్ లో నిలిచిన బొగ్గు ఉత్పత్తిభూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. భూపాలపల్లి కేటికే-2, కేటీకే -3 ఓపెన్ కాస్ట్ లో గనులోకి వరద నీరు చేరి 6 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. దీంతో సింగరేణికి సుమారు రెండు కోట్ల వరకు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ లో వరద నీరు చేరడంతో 4 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిగింది.రాకపోకలకు అంతరాయంభారీ వర్షాల వల్ల కాటారంమేడారం రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కేశవాపూర్%-%-పెగడపల్లి మధ్య ఉన్న పెద్దవాగు, బొర్రవాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలాఉంటే మహదేవపూర్ మండలం చంద్రుపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అన్నారం చంద్రుపల్లి మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా కాటారం మండలంలో వాగులో ఓ బొలెరో వాహనం కొట్టుకుపోయింది. గంగాపురి%-%మల్లారం గ్రామాల మధ్య కాజ్ వే పై నుంచి వరద నీరు ప్రవహిస్తుండగా, బొలెరో వాహనం కొట్టుకుపోగా, అందులో ఉన్న డ్రైవర్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో శుక్రవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి వరంగల్ లోని ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో శుక్రవారం అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ రెండు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇక జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఇక శనివారం కూడా భారీ వర్షాల ప్రభావం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు శనివారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# కరీంనగర్‌లో విజృంభిస్తున్న విషజ్వరాలు.. డేంజర్ బెల్ మ్రోగిస్తున్న డెంగీ



**కరీంనగర్ :**కరీంనగర్‌లో విస్తరిస్తున్న విషజ్వరాలుఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విష జ్వరాలు విజృంభించాయి. డెంగీ ఫీవర్ డేంజర్ బెల్ మోగిస్తుంది. సీజనల్ వ్యాధులు ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తున్నాయి. వైరల్ ఫీవర్స్ తో పాటు డెంగ్యూ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. జ్వర పీడితులతో ఆసుప్రత్రులన్ని కిటకిటలాడుతున్నాయి. ఇప్పటికే డెంగ్యూ జ్వరంతో వేములవాడ మండలంలో ఒకరు, సుల్తానాబాద్ లో మరొకరు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.రోజుకు రెండు డెంగీ కేసులు నమోదు అవుతున్నాయి. కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసు పత్రిలో గురువారం ఒక్కరోజే మూడు కేసులు నమోదయ్యాయి. విషజ్వరాలు, డెంగీ కేసుల పట్ల వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కావలసిన మందులు, బెడ్స్ సిద్ధం చేశారు. వణికిస్తున్న వ్యాదులు...వానకాలం నేపథ్యంలో వాతావరణ మార్పులు వచ్చి వ్యాదులు ప్రజల్ని వణికిస్తున్నాయి. జ్వరం, దగ్గు, జలుబుతో ఇబ్బందిపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో జిల్లాలోని ఆసుపత్రులు పేషెంట్లతో కిటకిటలా డుతున్నాయి. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి పెరిగింది. గత వారం రోజులుగా రోజుకు వెయ్యి మందికి పైగా ఔట్ పేషెంట్ లు హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నారు.ఇందులో ఎక్కువగా సీజనల్ వ్యాధుల వారే ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. డాక్టర్లకు చూపించుకునేందుకు వందలాది మంది క్యూలైన్లలో వేచి చూడాల్సి వచ్చింది. వీళ్లలో చాలా మంది అడ్మిట్ అయ్యారు. జ్వర పీడితుల కోసం ఇప్పటికే రెండు వార్డులు ఉన్న ప్పటికీ పేషెంట్ల సంఖ్య పెరుగుతుండడంతో అదనపు వార్డును ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి వెల్లడించారు.ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులు డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, మందుల కొరత లేదని స్పష్టం చేశారు. జ్వరం వస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని సీహెచ్ సీలు, పీహెచ్ సీల లో జ్వరం పీడితులు, సీజనల్ వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరుగుతున్నారు.ఈనెలలో 18 డెంగ్యూ కేసులు నమోదు.. ఉమ్మడి జిల్లా పరిధిలో డెంగ్యూ కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. గత నెలలో 135 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కాగా ఈనెలలో ఇప్పటి వరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 18 కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ లక్షణాలతో హాస్పిటల్ కు వస్తున్నవారి సంఖ్య పెరుగుతున్నట్లు డాక్టర్లు వెల్లడించారు.జ్వరం వచ్చినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు అంటున్నారు. జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచిస్తున్నారు. కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని కోరుతున్నారు.

# ఆ రైళ్లు ఇకపై ఈ స్టేషన్లలో కూడా ఆగుతాయి దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం

**హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నడుస్తున్న ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని స్టేషన్లలో మరికొంత కాలం పాటు నిలిపేందుకు రైల్వేశాఖ అనుమతించింది. ఏపీ, తెలంగాణల్లో 69రైళ్లు మరికొంత కాలం పాటు ప్రయాణికుల రాకపోకల కోసం ఆగుతాయి.

ఆ స్టేషన్లలో 69 ఎక్స్‌ప్రెస్ రైళ్లు మరికొన్నాళ్లు ఆగుతాయి రైలు ప్రయాణికులకు ఊరటనిచ్చేలా దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సంఖ్య తగ్గిపోవడం, ఆదాయం లేకపోవడం, రైలు ప్రయాణ సమయం గణనీయంగా పెరగడం వంటి కారణాలతో పలు స్టేషన్లలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకల్ని నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే పలు రైల్వే స్టేషన్లను పూర్తిగా మూసేశారు. దీనిపై ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమైనా రైల్వే శాఖ వెనక్కి తగ్గలేదు.

మరోవైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు గతంలో ఇచ్చిన అనుమతుల గడువు ముగియడంతో రాకపోకలు ఆగిపోతాయని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 69 రైళ్లకు అయా స్టేషన్లలో రాకపోకల్ని మరికొంత కాలం పొడిగిస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది.

రైళ్ల రద్దుపై ప్రయాణికులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు తాత్కాలికంగా మరికొంత కాలం పాటు అయా స్టేషన్లలో వాటిని ఆపేందుకు రైల్వేశాఖ అనుమతి ఇచ్చింది. ఈనెల 19 నుంచి 29 వరకు మొత్తం 69 రైళ్లకు గతంలో జారీ చేసిన గడువు ముగుస్తోంది.

ప్రయాణికుల నుంచి డిమాండ్ ఉన్న స్టేషన్లలో రైళ్లను ఆపేందుకు అనుమతిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ మీదుగా రాకపోకలు సాగించే రైళ్లు కొత్తగా మరో 30 స్టేషన్లలో ఇకపై ఆగుతాయి. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మొత్తం 60 రైళ్లకు కొత్తగా హాల్టింగ్ ఇవ్వగా, ఇందులో విజయవాడ మీదుగా రాకపోకలు సాగించే రైళ్లు 40కి పైగా ఉన్నాయి. ఈ సదుపాయం ప్రయోగాత్మకంగానే అమల చేస్తున్నామని, ప్రయాణికుల డిమాండ్‌తో పాటు ప్రయాణించే వారి సంఖ్యను బట్టి తర్వాత పునరాలోచన చేయాలని రైల్వే అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలోబెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో హజ్రత్ నిజాముద్దీన్-తిరుపతి(12708), సికిం ద్రాబాద్-రాయ్ పుర్(12771) , ఖమ్మంలో ఎర్నాకుళం- పట్నా(22669), మధిరలో తిరుపతి-సికింద్రాబాద్ (12763) ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం-మహబూబ్ నగర్(12861) ఎక్స్‌ప్రెస్ ఆగుతాయి.మంచిర్యాలలో హజ్రత్ నిజాముద్దీన్-తిరుపతి(12763), ఎర్నాకుళం-పట్నా(22669)



ఆగుతుంది.రామ గుండం స్టేషన్లో బెంగళూరు-దానాపూర్(12295), హైదరాబాద్-హజ్రత్ నిజాముద్దీన్(12721), మైసూర్-దర్భంగ(12578), బెనారస్-మనా డపం(22535), ఎర్నాకుళం-పట్నా(22669) రైళ్లు ఆగుతాయి.

మిర్యాలగూడ, నల్గొండ రైల్వే స్టేషన్లలో చెన్నై సెంట్రల్-హైదరా బాద్(12603), భువనేశ్వర్-సికింద్రాబాద్(17015), నాగర్సోల్-నర్సాపుర్(17232) రైళ్లు ఆగుతాయి.షాద్‌నగర్‌లో యలహంక-కాచిగూడ (17604), వరంగల్లో ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-హజ్రత్ నిజాముద్దీన్(12611), హజ్రత్ నిజాముద్దీన్-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ (12612) ఆగుతాయి. పెద్దపల్లి స్టేషన్లో ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-అహ్మదాబాద్(12655), సికింద్రాబాద్-రాయ పుర్(12771), అహ్మదాబాద్-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ (12656), సికింద్రాబాద్-రాయ పూర్(12771), రాయపుర్-సికింద్రాబాద్(12772), సికింద్రాబాద్-హిస్సార్ (22737), హిస్సార్-సికింద్రా (22738), హైదరాబాద్-రాక్సల్(17005), రాక్సల్-హైదరాబాద్(17006) రైళ్లను ఆపుతారు.

పూరి-తిరుపతి (రైలు నెంబరు 17479), తిరుపతి-కాకినాడ టౌన్ (రైలు నెంబరు 17249), బిలాస్పూర్- తిరుపతి (రైలు నెంబరు 17481)కు చినగంజాం స్టేషన్లో హాల్ట్ ఇచ్చారు. గుంటూరు-రాయగడ (రైలు నెంబరు 17243)కు భీమడోలు స్టేషన్లో హాల్ట్ ఇచ్చారు. గుంటూరు-నరసాపూర్ (రైలు నెంబరు 17281)కు పుట్లచెరువు స్టేషన్లో హాల్ట్ ఇచ్చారు. కాత్రా-కన్యాకుమారి (రైలు నెంబరు 18818)కు గూడూరు జంక్షన్లో, విజయవాడ-కాకినాడ పోర్టు (రైలు నెంబరు 17257)కు పసివేదల స్టేషన్, విజయవాడ- మచిలీపట్నం (రైలు నెంబరు 07866) కు ఉప్పులూరు స్టేషన్లో హాల్ట్ ఇచ్చారు.భువనేశ్వర్-సికింద్రాబాద్ (రైలు నెంబరు 17015)ను నడికుడి స్టేషన్లో, భువనేశ్వర్-సికింద్రాబాద్ (రైలు నెంబరు 17015)కు పిడుగురాళ్ల, సత్తెనపల్లి స్టేషన్లలో స్టాపింగ్ కల్పించారు. నాగర్సేల్-నర్సాపూర్ (రైలు నెంబరు 17232)కు కూడా సత్తెనపల్లి స్టేషన్తో పాటు నడికుడి, పిడుగురాళ్ల స్టేషన్లలో హాల్ట్ కల్పిం చారు.

ధర్మవరం-శేపల్లె (రైలు నెంబరు 17216)కు గెద్దలూరు స్టేషన్లో, లింగంపల్లి- నర్సాపూర్ (రైలు నెంబరు 17256), చెంగల్పట్టు-కాకినాడ (రైలు నెంబరు 17643)కు మంగళగిరి స్టేషన్లో హాల్ట్ కల్పించారు.ధర్మవరం-మచిలీపట్నం (రైలు నెంబరు 17216)ను మార్కాపురం రోడ్డు స్టేషన్లో, భువనేశ్వర్-సికింద్రాబాద్ (రైలు నెంబరు 17015)కు మిర్యాలగూడ స్టేషన్లో, నర్సాపూర్-లింగంపల్లి (రైలు నెంబరు 17255) కు నల్గొండ స్టేషన్లో, చెంగల్పట్టు కాకినాడ (రైలు నెంబరు 17643)ను న్యూ గుంటూరు స్టేషన్లో హాల్ట్ ఇచ్చారు.

## నిరుద్యోగులకు తలవంచిన రేవంత్ సర్కార్.. గ్రూప్-2 డిసెంబర్‌కు వాయిదా




**హైదరాబాద్ :** నిరుద్యోగుల ఉద్యమానికి రేవంత్ సర్కార్ తలవంచింది. ఎట్టకేలకు గ్రూప్-2 ఎగ్జామ్‌ను వాయిదా వేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో నిర్వహించాల్సిన గ్రూప్-2 రాతపరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడించనున్నారు.గ్రూప్-2 వాయిదాతో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని గత నెల రోజులుగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝుళిపించారు.ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. తెలంగాణ సచివాలయం ముట్టడికి కూడా నిరుద్యోగులు పిలుపునివ్వడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచనలో పడింది. మొత్తానికి నిరుద్యోగుల ఉద్యమం ఫలించింది.పోస్టోపోన్ వరకేనా..?

పోస్టులు పెం చుతారా..?మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెం చాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 2 వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్. మరి పోస్టులు పెంచుతారా..? లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కర్నాటక అడవిలో 12 అడుగుల కింగ్ కోబ్రా పట్టివేత



**బెంగుళూరు:** సుమారు 12 అడుగుల పొడుగు ఉన్న కింగ్ కోబ్రా కర్నాటకలో అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. అగుంబే గ్రామ పరిసరాల్లో సంచరిస్తున్న ఆ సర్పాన్ని చాలా చాకచక్యంగా బంధించారు. అగుంబే రెయిన్‌ఫారెస్ట్ రీసర్చ్ స్టేషన్‌లో ఫీల్డ్ డైరెక్టర్‌గా చేస్తున్న అజయ్ గిరి ఆ సర్పానికి చెందిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్ సుశాంత్ నందా కూడా ఆ వీడియోను షేర్ చేశారు.ఆ పాము రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో స్థానికులు చూశారు. దీంతో అది ఓ ఇంటి కాంపౌండ్‌లోకి వెళ్లి చెట్టుపై దాక్కుకున్నది. గ్రామస్థులు వెంటనే అటవీ అధికారులను అలర్ట్ చేశారు. తమ బృందంతో గిరి ఆ ఇంటికి వచ్చి పామును పట్టేశారు. ఓ రాడ్డు సాయంతో చెట్టు మీద నుంచి పామును కిందకు దించి, ఆ తర్వాత రెస్క్యూ బ్యాగ్‌లోకి పంపించారు.

అజయ్ గిరికి ఇన్‌స్టాలో 13వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. పాములను రెస్క్యూ చేస్తున్న వీడియోలను అతను తరుచూ పోస్టు చేస్తుంటారు. కింగ్ కోబ్రాను పట్టుకున్న అజయ్ గిరిపై ఫారెస్ట్ ఆఫీసర్ సుశాంత్ నందా ప్రశంసలు వ్యక్తం చేశారు.

## ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తాం : మంత్రి తుమ్మల



**పెద్దపల్లి :** ఆయిల్ పామ్‌సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారు. దేశంలో అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఅన్నారు. శుక్రవారం పెద్దపల్లి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాత్ పల్లి గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..ప్రజల ఇబ్బందులు తెలుసుకొని కాంగ్రెస్ మేనిఫెస్టోలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేర్చిందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. ఎలాంటి వాతావరణంలోనైనా ఆయిల్ పామ్ సాగు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి ప్రభుత్వం టార్గెట్‌గా నిర్ణయించిందన్నారు.

## మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవల్లో అంతరాయం.. ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులు, బ్యాంకింగ్, మీడియాపై ప్రభావం




**వాషింగ్టన్:** మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులు, బ్యాంకింగ్, మీడియా వంటి పలు రంగాలపై ప్రభావం చూపింది. అమెరికాలోని సెంట్రల్ క్లౌడ్ సేవలకు సంబంధించి సమస్యలు తలెత్తినట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. అజూర్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌లో కాన్ఫిగరేషన్ మార్పు వల్ల మైక్రోసాఫ్ట్ 365 సేవలకు విస్తృతంగా అంతరాయం కలిగినట్లు పేర్కొంది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించింది.కాగా, మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవలు వినియోగించుకునే పలు సంస్థలు, రంగాలపై ప్రభావం పడింది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా విమాన సేవలకు విఘాతం ఏర్పడింది. ఢిల్లీ, ముంబై విమానాశ్రయాలలో కొన్ని ఆన్‌లైన్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో లేనట్లు అకాసా ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. తాము కూడా సాంకేతిక సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్, స్పైస్‌జెట్ తెలిపాయి.మరోవైపు మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం వల్ల ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులతోపాటు, బ్యాంకింగ్, మీడియా వంటి పలు రంగాలపై ప్రభావం చూపింది. ఎయిర్‌లైన్స్, టెలికమ్యూనికేషన్స్ ప్రొవైడర్లు, బ్యాంకులు, మీడియా బ్రాడ్‌కాస్టర్లు ప్రభావితమైనట్లు ఆస్ట్రేలియాలోని వార్తా సంస్థలు పేర్కొన్నాయి. న్యూజిలాండ్‌లోని కొన్ని బ్యాంకుల ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయినట్లు వెల్లడించాయి. అలాగే పలు దేశాల్లో హాస్పిటల్ సేవలతోపాటు స్టాక్ మార్కెట్‌పై కూడా ప్రభావం చూపింది.

## కన్వర్ యాత్ర మార్గంలో దుకాణదారుల నేమ్‌ప్లేట్స్ ప్రదర్శన : యూపీ నిర్ణయంపై మాయావతి ఫైర్



**హైదరాబాద్ :** కన్వర్ యాత్ర మార్గంలో దుకాణాల యజ మానుల నేమ్‌ప్లేట్స్ ప్రదర్శిం చాలని యూపీ ప్రభుత్వ నిర్ణయంపై బీఎస్పీ చీఫ్ మాయావతి భగ్గుమన్నారు. యూపీ, ఉత్తరాఖండ్ ప్రభుత్వాల ర్ణయాలను ఆమె ఎక్స్ వేదికగా తప్పుపట్టారు. కన్వర్ యాత్ర మార్గంలో దుకాణదారులు, సిబ్బంది పేర్లను ప్రదర్శిం చాలని, ఎన్నికల్లో ప్రయోజనాల కోసం మాంసం విక్రయాలను నిషేధించాలని యూపీ, ఉత్తరాఖండ్ ప్రభుత్వాల నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని మాయావతి ట్వీట్ చేశారు.ఓ వర్గానికి చెందిన వారిని ఇలా ఆర్థిక బహిష్కరణ చేయడమనేది తీవ్రంగా ఖండించాల్సిన విషయమని ఆ పోస్ట్‌లో బీఎస్పీ చీఫ్ రాసుకొచ్చారు. మరోవైపు యూపీ సర్కార్ చర్యను బీజేపీ పేత, రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం దినేష్ శర్మ స్వాగతించారు. ప్రజల్లో పరస్పర శాంతి సామరస్యం వెల్లివిరిసేందుకే ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.రాజ్యాంగ వ్యవస్థలో పొందుపరిచిన మత విశ్వాసాలను గౌరవించడం, కాపాడటానికి ఇది ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు, పండుగలు, కన్వర్ యాత్ర వంటి కార్యక్రమాలకు నిబంధనలను ఉల్లంఘించరాదని ఈ ఉద్దేశంతో తీసుకున్న చర్యను స్వాగతిస్తున్నామని దినేష్ శర్మ అన్నారు. హిందూ, ముస్లింల మధ్య సామరస్యంపై ఈ చర్యలు ఎలాంటి ప్రభావం చూపబోవని ఆయన స్పష్టం చేశారు.

## రెండు రోజుల వ్యవధిలో 30 మందిపై వీధి కుక్క దాడి.. హడలెత్తుతున్న జనం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఓ చోట కుక్కల దాడిలో ప్రజలు గాయపడుతూనే ఉన్నారు. వీధికుక్కల దాడిలో చిన్నారులు మృత్యు వాత పడిన ఘటనలు ఇటీవల చోటుచేసుకున్నాయి. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు చెపు తున్నా.. కార్యరూపం దాల్చడం లేదు. చివరికి హైకోర్ట్ ప్రభుత్వాన్ని మందలించినా ఎలాంటి మార్పు కనిపించడం లేదు. తాజాగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో రెండు రోజుల వ్యవధిలో ఓ శునకం సుమారు 30 మందిని గాయపరిచింది.అదే కుక్క హుజూరాబాద్‌లో పారిశుద్ధ్య విధులకు వెళ్తున్న గాంధీనగర్‌కు చెందిన భాగ్య, విజయ్, సీనియర్ సానిటరీ సూపర్ వైజర్ రమేష్ దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. అలాగే మామిళ్లవాడలో ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను గాయ పరిచింది. కుక్కదాడిలో గాయపడినవారిని వరంగల్లోని ఎంజీఎంకు తరలించారు. కాగా, చిన్న పిల్లలు ఒంటరిగా కనిపిస్తే కుక్కలు దాడి చేస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. దీంతో పిల్లలను బయటకు పంపించడానికే స్థానికులు వణికి పోతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


## మైక్రోసాఫ్ట్ కాదు.. మాక్రోహార్డ్ : సెటైర్ వేసిన ఎలన్ మస్క్

**న్యూఢిల్లీ:** మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సర్వీసుల్లో సాంకేతిక సమస్య తలెత్తడంతో.. ప్రపంచ వ్యాప్తంగా విమాన రాకపోకలు ఆలస్యం అవుతున్నాయి. అనేక వ్యాపార సంస్థలు, బ్యాంక్‌లపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో బిలియనీర్ ఎలన్ మస్క్ ఓ సెటైర్ వేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఈ అంశంపై స్పందిస్తూ ఓ మీమ్‌కు లాఫింగ్ ఎమోజీని పోస్టు చేశారు. మైక్రోసాఫ్ట్ కాదు.. మాక్రోహార్డ్ అని కూడా మరో ట్వీట్ చేశారు.2021లో చేసిన క్రిప్టిక్ ట్వీట్‌ను మస్క్ ఇవాళ మరోసారి రీట్వీట్ చేశాడు. ఆ ట్వీట్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థను మాక్రోహార్డ్‌గా వర్ణించారు. ఇక ఇండియన్స్ ట్వీట్ చేసిన ఓ ట్వీట్‌కు నవ్వే ఎమోజీని పోస్టు చేశారు. ఆ ట్వీట్‌లో ఓ ఫోటోను పోస్టు చేశారు. అన్ని క్రాష్ అవుతున్నా.. ఎక్స్ మాత్రం ఇంకా ఫంక్షన్ చేస్తున్నట్లు ఆ ట్వీట్‌లో ఉంది.మైక్రోసాఫ్ట్‌కు చెందిన అజూర్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ 365 సర్వీసుల్లో సమస్యలు తలెత్తాయి. ఎయిర్‌లైన్స్, బ్యాంకులు, టెలికాం కంపెనీలు, టీవీ, రేడియో బ్రాడ్‌కాస్టర్లపై తీవ్ర ప్రభావం పడింది. విండోస్ వర్క్‌స్టేషన్లలో స్క్రీన్లు అన్నీ ఎర్రర్ చూపించాయి.




సమస్యను తగ్గిం చేందుకు ఇంపాక్ట్‌కు గురైన ట్రాఫిక్‌ను మరో సిస్టమ్‌కు మార్చనున్నట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ తెలిపి ంది.క్లౌడ్ సర్వీసుల్లో సమస్యల వల్ల స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా, విస్తారా, ఆకాశా ఎయిర్ సంస్థలకు చెందిన విమానాల బుకింగ్, చెక్ ఇన్, అప్‌డేట్స్ అన్నీ గల్లంతు అయ్యాయి. అమెరికాకు చెందిన ఫ్రంటైర్ ఎయిర్‌లైన్స్ 147 విమానాలను రద్దు చేసింది. 200 విమానాలను ఆలస్యం చేసింది. సన్ కంట్రీ, ఎలిగంట్ సంస్థలు కూడా 50 శాతం వరకు విమానాలను రద్దు చేశాయి.

## తిరుమలలో లైసెన్స్ ఫీజు చెల్లించని బాలాజీ భవన్ హెూటల్ లైసెన్స్ రద్దు



**తిరుమల :** లైసెన్స్ ఫీజు సకాలంలో చెల్లించని కారణంగా తిరుమల తొమ్మిది పెద్ద హెూటళ్లలో ఒకటైన బాలాజీ భవన్ హెూటల్ లైసెన్స్ ను టీటీడీ రద్దు చేసింది. కౌస్తుభం విశ్రాంతి భవనం సమీపంలో ఉన్న ఈ హెూటల్ చెల్లించవలసిన లైసెన్స్ ఫీజు రూ.76 లక్షలు బకాయి పడింది.గత నెలలో ఫీజు చెల్లించాలని సదరు హెూటల్‌కు తుది నోటీసులు జారీ చేశారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినా, లైసెన్సు ఫీజు చెల్లించనందుకు హెూటల్ లైసెన్స్‌ను రద్దు చేసినట్టు టీటీడీ అధికారులు వెల్లడించారు. టీటీడీ రెవెన్యూ, హెల్త్, విజిలెన్స్ అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందం హెూటల్‌ను స్వాధీనం చేసుకుంది.తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. కంపార్టుమెంట్లు అన్నీకూడా భక్తులతో నిండిపోయి టీబీసీ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 67,223 మంది భక్తులు దర్శించుకోగా 24,549 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

# ప్రకృతి సృష్టించిన అద్భుత వింతలు.. జీవితంలో ఒక్కసారైనా చూడాల్సిందే

**హైదరాబాద్ :** ప్రకృతి సహజంగా సృష్టించి అద్భుతమైన ప్రదేశాలు కొన్ని ఉన్నాయి. వాటిని చూడ్డానికి రెండు కళ్లు సరిపోవు. ఆ ప్రదేశాలు ఎక్కడున్నాయో, వాటి ప్రత్యేకత ఏంటో చూడండి.ప్రకృతి సృష్టించిన వింతలుప్రకృతి అంటేనే అందం. ప్రకృతి అంటే అద్భుతం. అందం, అద్భుతం కలబోసేలా ప్రకృతి సృష్టించిన ప్రదేశాలు కొన్ని ఉన్నాయి. సహజ పరిణామాల వల్ల ఈ ప్రదేశాల్లో మరెక్కడా లేని వింతలు ఉంటాయి. ఆ ప్రదేశాలేంటో, వింతలేంటో చూడండి. జీవితంలో వీటిని ఒక్క సారైనా చూడాల్సిందేనట.అరోరా బొరిలిస్, నార్వే: ఆకాశంలో రంగులుఆకాశంలో ఆకుపచ్చ రంగును పెయి ంట్ వేసినట్లున్న ఈ ఫొటో ఎడిట్ చేసింది కాదు. ప్రకృతి సృష్టించింది. దీన్ని నార్తర్న్ లైట్ అంటారు. ఆకాశంలో ఆకుపచ్చ, పర్పుల్ రంగుల్లో కాంతులను చూడొచ్చిక్కడ. రంగులు తాండవం చేస్తున్నట్లుంటాయి. ఈ అద్భుతాన్ని చూడ్డానికి రెండు కళ్లు చాలవు. భూమి అయస్కాంత క్షేత్రం సూర్యుని కణాలతో ఢీ కొనడం వల్ల ఈ రంగుల కాంతి ఏర్పడుతుంది.బయో లుమినిసెంట్ బీచ్, మాల్దీవ్స్:మెరిసే బీచ్, మాల్దీవ్స్తెలుపు రంగు ఇసుక, నీలి రంగు నీళ్లతో మాల్దీవుల్లో బీచులు ఆకర్షణీయంగా ఉంటాయి. సముద్ర ప్రాంతాలు



ఇష్టపడే వాళ్లకి మాల్దీవ్స్ మంచి యాత్రా ప్రదేశం. ఇదంతా పగటి పూట ముచ్చట. రాత్రయితే ఈ అందం రెట్టింపు అవుతుంది. మాల్దీవ్స్ లోని రా అటోల్ ప్రాంతానికి వెళ్తే దీన్ని చక్కగా చూడొచ్చు. రాత్రి సముద్ర తీరాలు నీలిరంగు కరెంట్ పురుగులు వాలినట్లు మెరిసిపోతాయి. బయో లుమినిసెన్స్ అనే ప్రక్రియ వల్ల ఈ వింత జరుగుతుంది. ఒక్కసారైనా ఈ వింత చూడాల్సిందే.రెయిన్ బో మౌంటెన్, పెరూ:ప్రకృతి పెయింట్ వేసిన అతిపెద్ద కాన్వాస్ అనుకోవచ్చు వీటిని. పెరూ దేశంలోని రెయిన్ బో పర్వతాలు రంగురంగులతో పెయింట్ వేసినట్లుంటాయి. వీటి మీదున్న మంచు పొర కరిగిన తర్వాత 2013 లో వీటిని కనుగొన్నారు. పర్పుల్, ఆకుపచ్చ, నీలం, పసుపు రంగు రాళ్లతో పెయింట్ వేసినట్లుంటుంది. మినరళ్ల పొరలు పేరుకుపోవడం వల్ల ఈ రంగులు ఏర్పడ్డాయట. ఈ వింత చూడ్డానికి పెరూలోని కూస్కో అనే ప్రదేశానికి వెళ్లాల్సిందే.డైమండ్ బీచ్, ఐస్ ల్యాండ్: డైమండ్ బీచ్ఈ డైమండ్ బీచ్ చూస్తే భూమి మీద ఉన్న విషయమే మర్చిపోతాం. ఏదో వింత లోకంలో ఉన్నట్లుంటుంది. నల్లటి ఇసుక మీద తెల్లగా అచ్చం వజ్రాల్లాగా మెరిసే మంచు ముక్కలుంటాయి. వీటికున్న ఆకారం కూడా ప్రత్యేకంగా వజ్రాలనే పోలి ఉంటుంది. ఈ వింతను చూడాలంటే ఐస్ ల్యాండ్ లోని సౌత్ కోస్ట్‌కు వెళ్లాల్సిందే.వైటోమో గ్లో కేవ్స్, న్యూజిల్యాండ్:మెరిసే గుహలుమెరిసే గుహలున్యూజిల్యాండ్ లో ఉన్న వైటోమో గ్లో కేవ్స్ ఇంకా ప్రత్యేకమైనవి. ఈ గుహల్లో పై బాగంలో గ్లో వార్మ్ ఉంటాయి. అంటే మెరిసే పురుగులు. వీటివల్ల గుహలు మెరిసిపోతాయి. కింద నీళ్లు ఉండటం వల్ల ఆ మెరుపు మరింత రెట్టింపవుతుంది. ఒక బోట్ రైడ్ లో వీటిని వీక్షిస్తే నెరెల్లబెట్టి చూడాల్సిందే.

# పాత అట్టపెట్టెలతో క్యాలెండర్, ఆర్గనైజర్ మరెన్నో..



**హైదరాబాద్ :** ఇంట్లో కార్డ్‌బోర్డ్ బాక్స్ ఉంటే దానికి కొత్త రూపమిచ్చి పనికొచ్చే వస్తువు లాగా తయారు చేసేయొచ్చు. అదెలాగో చూసేయండి.కార్డ్‌బోర్డ్ బాక్స్ డీఐవైషూలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, గ్యాడ్జెట్లు, ఆన్‌లైన్ లో కొన్న పార్శిళ్లు.. ఏవైనా సరే అట్టపెట్టేలోనే పెట్టిస్తారు. అయితే వాటిని దేనికైనా పనికొస్తాయేమో అని ఉంచి ఉంచీ చివరికి పడేస్తాం. ఈసారి అలా పడేయాల్సిన అవసరం లేకుండా వాటితో ఆకర్షణీయమైన వస్తువులు ఎలా చేయాలో చూడండి. చాల్లా సింపుల్‌గా రెడీ అవుతాయివి.కార్డ్‌బోర్డ్ తో ఆర్గనైజర్అట్టపెట్టెను ఆర్గనైజర్ లాగా వాడుకోవచ్చు. అయితే దానిమీద ఏవో కంపెనీ పేర్లు అన్నీ కనిపిస్తుంటాయి. అలాగే దాన్ని వాడుకోలేం కూడా. అందుకే దాన్ని కాస్త కళాత్మకంగా తయారు చేయండి. ఇంట్లో పాత బియ్యం బస్తా ఉంటే దాన్ని కత్తిరించి ఈ అట్టపెట్టెకు చుట్టేయండి. మీద మీకిష్టమైన రంగులతో ముస్తాబు చేస్తే సరి. లేదంటే మందపాటి దారం ఉంటే పెట్టె చుట్టూ దాన్ని చుట్టేయండి. మంచి లుక్ వస్తుంది. మీకు మరికాస్త ఓపిక ఉంటే.. న్యూస్ పేపర్లు లేదా రంగుల పేపర్లను చుట్టి స్ట్రాలాగా తయారు చేయండి. వాటిని డబ్బా చుట్టూ అతికిస్తే చాలా అందంగా కనిపిస్తాయి.బుక్ షెల్ఫ్:పుస్తకాలు నిలువుగా పట్టేంత అట్ట పెట్టెలుంటే వాటిని బుక్ షెల్ఫ్ లాగా వాడొచ్చు. దానికోసం ఒక అట్టపెట్టె పైభాగం చివర్లను కాస్త ఏటవాలుగా కట్ చేసుకుంటే సరిపోతుంది.కార్డ్‌బోర్డ్ తో షోకేజ్‌కార్డ్ బోర్డును మీకిష్టమైన ఆకృతిలో కట్ చేసుకుని అతికించండి. దాని మధ్యలో అరల్లాగా కార్డ్ బోర్డ్ ముక్కలని అతికించుకుంటే చాలు. దీన్ని గోడకు అతికిస్తే మంచి షోకేజ్ రెడీ అయినట్లే. దీంట్లో చిన్న వస్తువులు ఏవైనా పెడితే మంచి లుక్ ఉంటుంది. పైన రంధ్రం చేసి గోడల మూలల్లో వేలాడదీసినా బాగుంటుంది. దీనికి మంచి రంగు పెయింట్ వేసి లుక్ పూర్తి చేయండి.క్యాలెండర్‌పైన ఫొటోలు చూయించినట్లుగా కార్డ్ బోర్డుతో డెస్క్ టాప్ క్యాలెండర్ తయారు చేయొచ్చు. 12 నెలల కోసం 12 ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇక 0 నుంచి 9 అంకెలుండే 2 సెట్లను కట్ చేసుకుంటే చాలు. వాటి మీద అంకెలు చక్కగా రాసుకోవాలి. చుట్టూ కార్డ్ బోర్డ్ తోనే ఫ్రేమ్ తయారు చేసి నెలల్ని, అంకెల్ని వేలాడదీస్తే సరిపోతుంది. దీనికి మీ సృజనాత్మకతను జోడించి మంచి రంగులు, బొమ్మలు వేసుకుంటే ఇంకా బాగుంటుంది.మేజ్ గేమ్:కార్డ్ బోర్డ్ డీఐవైకార్డ్ బోర్డ్ డీఐవై చిన్న పిల్లలకు కార్డ్‌బోర్డ్ వాడి మంచి మేజ్ గేమ్ తయారు చేసి ఇవ్వవచ్చు. చేయాల్సిందల్లా చిన్న చిన్న అట్టముక్కలు కట్ చేయడమే. కార్డ్ బోర్డ్ మరీ లోతుగా ఉంటే.. సగానికి కట్ చేసేయండి. దాని మీద అక్కడక్కడా రంధ్రాలు చేయండి. మేజ్ లాగా అట్ట ముక్కల్ని అతికించండి. చిన్న బాల్ వేస్తే మొదటి నుంచి చివరికి చేరేలా ఒక గేమ్ తయారు చేసేయండి. పిల్లలకు మంచి యాక్టివిటీ అవుతుంది.ఈ పనికిరాని కాగితపు కార్డ్బోర్డులను విసిరేయడానికి బదులుగా, వాటిని కాస్త చక్కగా కట్ చేసి రంగు వేసేసి టేబుల్ మీద పెట్టేసుకున్నా అవసరం లేని వస్తువులు వేసుకోడానికి పనికొస్తాయి.


# పిడుగులా వచ్చిపడే తలనొప్పి, ఎప్పుడు వస్తుందో తెలియదు కానీ ఇబ్బంది పెట్టేస్తుంది

**హైదరాబాద్ :** తలనొప్పి ఎప్పుడు ఎవరినీ ఇబ్బంది పెడుతుందే చెప్పడం కష్టం. తలనొప్పిలో ఒకరకం పిడుగు తలనొప్పి. వీటిని 'థండకర్ క్లాప్' తల నొప్పి అంటారు.పిడుగు తలనొప్పిప్రతి వ్యక్తికి ఏదో ఒక సమయంలో తలనొప్పి వస్తూనే ఉంటుంది. కొంతమందికి మైగ్రేన్ తలనొప్పులు ఎంతో వేధిస్తాయి. అలాగే తలనొప్పిలో మరో రకం ఉంది. అదే 'పిడుగు తలనొప్పి'. దీన్ని %ఉష్ట్రబఅసవతీ ఎశ్రీఖజూ ఎఝుఝుఎష్ట్రవ% అంటారు. అంటే ఒకేసారి అకస్మాత్తుగా ప్రారంభమయ్యే తలనొప్పి ఇది. ఒకేసారి తీవ్రంగా వచ్చే ఈ తలనొప్పిని తట్టుకోవడం కష్టమే. తలనొప్పి మొదలైన కొన్ని క్షణాల్లోనే అది విపరీతంగా పెరిగిపోతుంది. పిడుగుపాటు తలనొప్పి అనేది ఆకస్మికంగా ప్రారంభమయ్యే తీవ్రమైన తలనొప్పి, ఇది ప్రారంభమైన ఒక నిమిషం లేదా అంతకంటే తక్కువ సమయంలో దాని గరిష్ట తీవ్రతను చేరుకుంటుంది. తీవ్రమైన అంతర్లీన పరిస్థితులను సూచించే సామర్థ్యం ఉన్నందున తక్షణ వైద్య సహాయం అవసరం.పిడుగు తలనొప్పి లక్షణాలుపిడుగు తలనొప్పి రావడానికి ముందు కొన్ని రకాల లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. ఈ తలనొప్పితో వికారం, వాంతులు, స్పృహ తప్పడం, గందరగోళం, మూర్ఛలు, మెడ బిగుతుగా మారడం,



కాంతి – ధ్వని వంటివి తట్టుకోలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. పిడుగు తలనొప్పి రావడానికి కారణాలుపిడుగులా వచ్చిపడే తలనొప్పిని తేలికగా తీసుకోకూడదు. ఇది కొన్ని ప్రమాదకరమైన సమస్యలకు కారణం అవుతుంది. సుబారాక్నోయిడ్ రక్తస్రావం: మెదడు, దాని చుట్టుపక్కల పొరల మధ్య రక్తస్రావం జరిగినప్పుడు ఇలా పిడుగులాంటి తీవ్రమైన తలనొప్పి వచ్చిపడుతుంది.రివర్సిబుల్ సెరిబ్రల్ వాసోకాన్స్ట్రిక్షన్ సింద్రోమ్: మెదడులోని రక్త నాళాలు తాత్కాలికంగా కుచించుకుపోయినప్పుడు కూడా ఇలా తీవ్రమైన తలనొప్పి వచ్చే అవకాశం ఉంది.ఎప్పుడు వైద్య సహాయం తీసుకోవాలి?
పిడుగు తలనొప్పిని ప్రతిసారీ తేలికగా తీసుకోకూడదు. కొన్ని సార్లు అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. అకస్మాత్తుగా తలనొప్పి వచ్చి ఒక నిమిషంలోనే తీవ్ర స్థాయికి చేరితే, వెంటనే వైద్య సహాయం తీసుకోండి. మెదడులోని ఏర్పడిన సమస్యలను నివారించడానికి వైద్యుడిని సంప్రదించడం లేదా సమీప ఆసుపత్రికి చేరుకోవడం చాలా ముఖ్యం.రోగ నిర్ధారణ, చికిత్సమొదల ఆర్డర్ బ్రెయిన్ ఇమేజింగ్ (సిటి లేదా ఎంఆర్ఐ) వంటి న్యూరోలాజికల్ పరీక్ష చేస్తారు. మెదడులో రక్తస్రావంలాంటివి జరిగాయేమో తెలుసుకుంటారు. రోగనిర్ధారణ జరిగాక చికిత్సను ఆరంభిస్తారు. ఇందులో నొప్పి తగ్గేందుకు ఇస్తారు. అనూరిజం లేదా ధమనుల విచ్ఛేదనలకు శస్త్రచికిత్స కూడా చేయాల్సి రావచ్చు.నివారణ చిట్కాలుఅధిక రక్తపోటు పెరిగిపోయినా , ధూమపానం లేదా అధిక మద్యపానాన్ని నివారించడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటి ంచాలి. చిన్నచిన్న జీవనశైలి మార్పులతో థండర్క్లాప్ తలనొ ప్పిని నివారి ంచవచ్చు. అయినప్పటికీ, పిడుగు తలనొప్పి బారిన పడితే నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నాయేమో చెక్ చేసుకోవాలి.

# 'విండోస్' క్రాష్?- ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన సేవలు!




**హైదరాబాద్ :** మైక్రోసాఫ్ట్ విండోస్ క్రాష్ అయ్యింది. ప్రపంచవ్యాప్తంగా విండోస్ సేవలకు అంతరాయం ఏర్పడింది.మీ ల్యాప్‌టాప్/ పీసీ పనిచేయడం లేదా కంగారు పడకండి..మీ పర్సనల్ ల్యాప్‌టాప్, ఆఫీస్ ల్యాప్‌టాప్/ పీసీ పనిచేయడం లేదా విండోస్ మాటిమాటికి షట్‌డౌన్, రీస్టార్ట్ అవుతోందా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. శుక్రవారం ఉదయం ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ విండోస్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ంది.భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 11:15 ప్రాంతంలో విండోస్ పీసీలు సడెన్‌గా ఆఫ్ అయిపోయాయి. బ్లూ స్క్రీన్‌లు కనిపించాయి. అంతేకాదు.. ఈ రీస్టార్ట్ అనేది ఒక లూప్‌లో జరగడం మొదలైంది. ఫలితంగా వినియోగదారులు ఆందోళనకు గురయ్యారు."మీ సిస్టమ్‌కి సమస్య వచ్చింది. రీస్టార్ట్ చేయాలి. ఎర్రర్‌ఇన్ఫోని సేకరిస్తున్నాము. మీ సిస్టమ్‌ని రీస్టార్ట్‌చేస్తాము," అని విండోస్ బ్లూ స్క్రీన్ మీద టెక్స్ట్ కనిపించింది. ఇది బ్లూ స్క్రీన్ ఆఫ్ డెట్ ఎర్రర్ (బీఎస్ఓడీ).అయితే అనే సిస్టమ్ ఫెయిల్ అవ్వడంతో ప్రపంచవ్యాప్తంగా విండోస్ పీసీలు షట్‌డౌన్ అయినట్టు

# కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

**- ఏడు లక్షల కోట్ల అప్ప నెత్తిన పెట్టిన ఘనుడు - అరచాక పాలన సాగించిన కెసిఆర్: పొంగులేటి**

**కరీంనగర్,జూలై19:** కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పదేళ్ల పాలనపై ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్ గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ తో పాటు ఇరిగేషన్, విద్యుత్ సంస్థల్లో కేసీఆర్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ త్వరలోనే పేకమేడ లాగా కూలిపోతుందన్నారు. రైతుబంధు నిధులను రుణమాఫీ కోసం వాడామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతు భరోసా రైతులకు ఇచ్చి తీరుతామని చెప్పారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ లాగా రుణమాఫీకి పదేళ్ల సమయం తీసుకోలేదని.. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని తెలిపారు. వాస్తవాలను బిఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల మాదిరి గొప్పలకు వెళ్లడం లేదని ఉద్ఘాటించారు.

బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు.

ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు. కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు.కేసీఆర్ చేసింది పదేళ్లల్లో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు.

# వినుకొండలో వైఎస్ జగన్ పర్యటన

**- హత్యకు గురైన రషీద్ కుటుంబానికి పరామర్శ - అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ**



**పల్నాడు,జూలై19:** వినుకొండలో రెండు రోజుల కిందట దారుణ హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రషీద్ తల్లిదండ్రులు హత్యపై అనుమానాలు వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షల కారణంగా హత్యలు చేశారని చెబుతన్నారని.. కానీ రాజకీయ కక్షల కారణంగానే హత్య చేశారని రషీద్ తల్లి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. హంతకుడు జిలానీ కాల్ రికార్డులు తీస్తే .. ఎవరెవరితో మాట్లాడారో స్పష్టత వస్తుందన్నారు. రషీద్ హత్య వెనుక కుట్ర ఉందని.. ప్రధాన నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేవన్నారు. నిందితుడు జిలానీకి టీడీపీతో సంబంధాలు ఉన్నాయని ఆయుధం సరఫరా చేసిన వ్యక్తి పేరు చెప్పినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిందితుడు జిలానీ వెనుక టీడీపీ వాళ్లు ఉన్నారన్నారు. తన కొడుకును చంపిన వాళ్లను రోడ్డుపైనే ఉరి తీయాలి అని రషీద్ తల్లిదండ్రులు జగన్ ను కోరారు. టీడీపీ నేతలతో జిలానీ ఉన్న ఫొటోలను జగన్‌కు రషీద్ కుటుంబ సభ్యులు చూపించారు. 'హత్య వెనుక ఎవరున్నా వదలం. మీ కుటుంబానికి అండగా ఉంటాం' అని జగన్ వారికి ధైర్యం చెప్పారు. సుధాకరన్నకు ఫోన్ చేస్తే అన్నీ చూసుకుంటారని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏపీలో దారుణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పోలీసులు వారికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. మోసపు మాటలతో అధికారంలోకి వచ్చారని.. ఇచ్చిన ఏ హామీని అమలు చేయడం లేదని రషీద్ కుటుంబసభ్యులతో జగన్ అన్నారు. ఉదయం పదొండు గంటల సమయంలో తాడేపల్లి నుంచి బయలుదేరిన వైసీపీ అధినేత సాయంత్రం ఐదు గంటల సమయంలో వినుకొండ చేరుకున్నారు. చాలా చోట్ల వైసీపీ నేతలు జన సమీకరణ చేసి.. రోడ్డు బలప్రదర్శన చేశారు. అదే సమయంలో వర్షం కూడా పడుతూండటంతో.. వాహన శ్రేణి నెమ్మదిగా సాగింది. మాజీ సీఎం హోదాలో ఉన్నందున జడ్ ప్లస్ సెక్యూరిటీని ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా బు÷-లలెట్ ప్రూఫ్ వాహనాన్ని కేటాయించారు. అయితే జగన్ ఆ వాహనంలో ప్రయాణించలేదు. ప్రైవేటు వాహనంలో వెళ్లారు. ఆ వాహనం ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయిందని వైసీపీనేతలు ప్రచారం చేశారు. కానీ అది అబద్ధమని వాహన శ్రేణిలోనే బు÷-లలెట్ ప్రూఫ్ వాహనం ఉందని పోలీసులు ప్రకటన విడుదల చేశారు.

# ఎపిలో పెరిగిన హత్యలు, దాడులు, అకృత్యాలు

**- వెయ్యికిపైగా ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు ధ్వంసం - ప్రత్యర్థులను వేధించేందుకే అధికార యంత్రాంగం**

**- ఎంపిలు, ఎమ్మెల్యేలకు కూడా రక్షణ కరవు - 50 మందికిపైగా సివిల్స్ క్యాడర్ ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వలేదు**

**- ప్రధాని మోడీకి వైఎస్ జగన్ సంచలన లేఖ - జగన్ లేఖపై రాజకీయ దుమారం**

**అమరావతి,జూలై19** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారినప్పటి నుంచి హత్యలు, దాడులు, అకృత్యాలు పెరిగిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వైసీపీ అధ్యక్షుడు లేఖ రాశారు. ఇప్పుడీ లేఖపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పాలన కోసం వినియోగించాల్సిన అధికార యంత్రాగాన్ని ప్రత్యర్థులను వేధించడానికి వాడుతున్నారని అందులో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి యంత్రాంగాన్ని పూర్తిగా రాజకీయ వేధింపుల కోసం వాడుతున్నారని ఫిర్యాదు చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో నడి రోడ్డుపై ఓ యువకుడు హత్య ఉదంతాన్ని వివరించారు. ప్రజలతోపాటు అఖిల భారత సర్వీస్ ఉద్యోగులకు కూడా వేధింపులు తప్పడం లేదని ఇప్పటి వరకు దాదాపు 50 మందికిపైగా సివిల్స్ క్యాడర్ ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇవ్వలేదని తెలిపారు. ప్రధాని మోదీకి గురువారం రాత్రి లేఖ రాసిన జగన్ అందులో ఏం ఫిర్యాదు చేశారంటే....' ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 31 మంది హత్యకు గురయ్యారు. 300 మందిపైగా వ్యక్తులపై హత్యాయత్నాలు జరిగాయి. ప్రభుత్వ వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యాయత్నం చేశారు. వెయ్యికిపైగా ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు. ముఖ్యంగా ఊళ్లలో టీడీపీ అరాచకాలు భరించలేక పాతికవేల కుటుంబాలు ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాయి. రోజూ జరిగే దౌర్జన్యాలు, దోపిడీలు, దాడులు సరేసరి' అని లేఖలో వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని టార్గెట్ చేసుకొని మాత్రమే పాలన సాగుతోంది. ప్రజలకు మేలు జరిగే పాలన అందివ్వడం లేదని ఆరోపించారు జగన్. రాజకీయాల్లో వైసీపీ అనే పార్టీ ఉండకూడదనే లక్ష్యంతోనే దాడులు దుర్మార్గాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రభుత్వ పెద్దల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అంతా ఏకమైన ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాక ముందు నుంచే రెడ్‌బుక్ పేరుతో అధికారులను, ప్రత్యర్థులను బెదిరించారని ఇప్పుడు దాన్నేఅమలు చేస్తున్నారని ఆరోపించారు జగన్. చాలా ప్రాంతాల్లో రెడ్‌బుక్ హోర్డింగ్స్ పెట్టి మరీ దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులు చేయాలని శ్రేణులకు సంకేతాలు ఇవ్వడం, అడ్డుకోవద్దని అధికారులకు సూచనలు రెండూ ఒకే సారి చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఆంధప్రదేశ్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధప్రదేశ్‌లో ఎన్నికల తర్వాత జరిగిన ఘర్షణలపై కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దిగజారుతున్నాయని ఇక్కడ వాస్తవ స్థితిగతులు వివరించేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని ప్రధానమంత్రిని జగన్ కోరారు. ఏపీలో రాజ్యాగబద్ధ సంస్థలు సక్రమంగా పని చేయడం లేదని ప్రజలకు రక్షమ లేకుండా పోయిందని భయానక వాతావరణం ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి నేటి వరకు వైసీపీ కార్యకర్తలతోపా ఓటు వేయని వారిపై, ఆస్తులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. వైసీపీ తరపున పోటీ చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలకే రక్షణ లేకుండా పోయిందని వారిపై కూడా దాడులు జరుగుతున్నాయని వివరించారు. పుంగనూరులో మిథున్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి నివాసం వద్ద జరిగిన ఘటనలు ప్రధానమంత్రికి వివరించారు జగన్. ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న టీడీపీ శ్రేణులను అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిశ్చేష్టులై ఉండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంపీలకే రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజలపై దాడులు చిన్నారులపై అఘాయిత్యాలు నిత్యకృత్యమైపోతున్నాయని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో ఉన్మాదులు రెచ్చిపోయి ప్రత్యర్థులపై పగ సాధిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఏపీని విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఉత్తమంగా తీర్చిదిద్దామని. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కాపాడామన్నారు జగన్. ఇప్పుడు హత్యలు, మానభంగాలు, కక్షపూరిత దాడులు తప్ప ప్రజలకు జరుగుతున్న మేలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# వైసిపి హయాంలో చేపట్టిన పనుల్లో డొల్ల

**- మంజూరైన నిధులకు, పనులకు కానరాని పొంతన**

**- ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్ హడావిడి - ఇచ్ఛాపురం పర్యటనలో అధికారులతో మంత్రి రామ్మోహన్ సమీక్ష**

**శ్రీకాకుళం,జూలై19:** వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన చాలా పనుల్లో డొల్లతనం సమీక్షల్లో బయటపడుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇరిగేషన్, రూరల్ వాటర్ స్కీమ్, పంచాయతీరాజ్, పథకాల్లో గతంలో మంజూరైన నిధులు పనులకు పొంతన లేదని చెప్పారు. ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హడావిడి చేశారని అన్నారు. 400 గ్రామాలకు మంచి నీరు అందితుందని.. ఇంకా 700 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని తెలిపారు. జిల్లా దశ దిశను మార్చే నదుల అనుసంధానంపై ప్రత్యేక కార్యాచరణలో ముందుకు వెళ్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇచ్ఛాపురంలో శుక్రవారం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన




తర్వాత తొలిసారి తెలుగుదేశం కంచుకోట ఇచ్ఛాపురం నియోజకవర్గ పర్యటనకు వచ్చారు. సాదరంగా ఆహ్వానం పలికిన కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ స్వేచ్ఛ వతి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్న అనంతరం ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బెందాళం అశోక్‌తో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ, మండలంలోని ప్రధాన సమస్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం వచ్చే విధంగా మేము చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూడా కలిసి సమస్యలను పరిష్కరిస్తాం అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ దాసరిరాజు , మున్సిపల్ చైర్మన్ ముఖ్య అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే మైక్రోసాఫ్ట్‌కు సంబంధించిన 365 యాప్స్ సేవల్లో శుక్రవారం సాంకేతిక సమస్యలు తలెత్తాయి.

## తెలంగాణలో గ్రూప్-2, 3 పరీక్షల వాయిదా

**ప్రభుత్వం అంగీకరించిందన్న ఎంపి మల్లు రవి**

**హైదరాబాద్,జూలై19:** తెలంగాణలో గ్రూప్-2,3పరీక్షల వాయిదాకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం త్వరలో తేదీలు ప్రకటిస్తుందని చెప్పారు. డిసెంబరులో గ్రూప్-2 నిర్వహణకు ప్రభుత్వం అంగీకరించిందని చర్చల్లో పాల్గొన్న అభ్యర్థులు వెల్లడించారు. గ్రూప్-2 పోస్టుల పెంపుపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. గ్రూప్ -2 పరీక్షల అంశంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో అభ్యర్థులతో చర్చించారు. డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షల మధ్య వారం రోజుల మాత్రమే వ్యవధి ఉండటంతో వాయిదా వేయాలని అభ్యర్థులు కోరారు. ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గ్రూప్-2 అభ్యర్థులు తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో మొత్తం 783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాలని మార్చి నెలలో కమిషన్‌నిర్ణయించిన విషయం తెలిసిందే.గ్రూప్-2 ఉద్యోగాలకు 5.51లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

## బిల్కిస్ బానో కేసులో దోషులకు షాక్

**బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ,జూలై19:** బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది. రెమిషన్ వచ్చేవరకు తమకు బెయిల్ మంజూరుచేయాల్సిందిగా దోషులు సుప్రీంను ఆశ్రయించారు. కాగా అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ పిటిషన్‌ను నిరాకరించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం దీనిని పూర్తిగా తప్పుడు పిటిషన్‌గా పేర్కొంది. కోర్టులోని ఒక బెంచ్ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్ ఎలా అప్పీల్ చేస్తారని ప్రశ్నించింది. కాగా దోషులు రాధేశ్యామ్ భగవాన్‌దాస్ షా, రాజుభాయ్ బాబూలాల్ సోనీ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరగా దానికి బెంచ్ అనుమతించింది. షా మధ్యంతర బెయిల్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు.2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్న మతపరమైన అల్లర్లలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గుర య్యారు. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 14 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్న వారికి 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దీంతో 2022 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బానో సుప్రీం తలుపుతట్టారు. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ.. వారి విడుదల చెల్లదని జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

## లష్కర్ బోనాలకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,జూలై19:** సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు హాజరు



కావాలని సిఎం రేవంత్ రెడ్డిని కమిటీ కోరింది. ఈమేరకు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు ఆహ్వానించింది. ఆలయ అర్చకులు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రజావాణిలో మొత్తం 545 దరఖాస్తులు రాక

**దరఖాస్తులను స్వీకరించిన చిన్నారెడ్డి**



**హైదరాబాద్,జూలై19:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 545 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 95, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 84 , విద్యుత్ శాఖ కు సంబంధించి 82, హౌజింగ్ కు సంబంధించి 79 దరఖాస్తులు, పంచాయతి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబంధించి 47, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చినవారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ప్రకటనల పేరుతో ప్రజాధనం వృధా

**ఏకమొత్తంలో 2 లక్షల మాఫీపై చిత్తశుద్ధి ఏదీ**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివేకా, కోవా లక్ష్మి**

**హైదరాబాద్,జూలై19:** రేవంత్ ప్రభుత్వం ప్రకటనల పేరుతో ప్రజా ధనాన్ని ఎందుకు వృథా చేస్తోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ప్రశ్నించారు. ఒకే సారి 2లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుందా అని నిలదీశారు. దేవుడి మీద ఒట్టేసి కూడా మాట తప్పుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ చేసి ఎందుకు ఆర్భాటాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎవరి జాగీరని గతంలో తమను ప్రశ్నించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి జాగీరని ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా రేవంతరెడ్డిని నిద్రపోనివ్వమని అన్నారు. బౌరంపేటలో 600మంది రైతులున్న ఓ సొసైటీలో కేవలం 11మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని.. దీనికే సంబరాలు చేసుకోవాలా? అని నిలదీశారు. లక్షలోపు ఇంత మందికి ఎగ్గొడితే మరి రెండు లక్షల్లో ఎంతమందికి ఎగ్గొడతారని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి ఉండి ఇంకా కేసీఆర్‌పై ఏడుస్తున్నారని.. అలా చేయొద్దని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ హితవు పలికారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి (ఐనీలజీ ఒజీలీపతి) ప్రశ్నించారు. రైతులను అడిగి రైతు భరోసా ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శలు చేశారు.

# ప్రభాస్‌తో అను రాఘవపూడి జత

## ఫౌజీని తెరకెకకించే యత్నాలు



టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్యానికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.

# నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో

## హీరోయిన్ జాన్వీ కపూర్ అంటూ వార్తలు



'దసరా' సినిమా కాంబోలో మరో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి మరో సినిమా చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్‌ని ఎంచుకొన్నట్టు వార్తలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా ఈ విషయంపై ఇంకా స్పందించకపోయినా జాన్వీ ఎంట్రీ దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. జాన్వీకి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో రెండు భారీ చిత్రాల్లో అవకాశం అందుకుంది. అయితే ఇప్పటికీ ఏదీ ప్రేక్షకుల ముందుకు రాలేదు.ప్రస్తుతం 'దేవర' షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబోలో రూపుదిద్దుకొంటున్న సినిమా లోనూ ఆమె కథానాయిక. 'పుష్ప 2'లో ఐటెమ్ సాంగ్ కోసం జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు నాని అభిమానులు మరో చర్చ లేవనెత్తారు. నాని పక్కన జాన్వీ ఏమిటన్నది నేచురల్‌స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న. 'నాని అన్నా.. నీకు జాన్వీ సెట్ కాదు..' అంటూ కొంతమంది ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సలమాలు ఇస్తున్నారు. జాన్వీ అక్కలా ఉంటుందని కొంతమంది సెటైర్లు విసురుతున్నారు. 'దసరాలో కీర్తి సురేష్‌తో నీ జోడీ బాగుంది కదా, తననే తీసుకోండి' అంటున్నారు. 'హాయ్ నాన్న'లో మృణాల్ విషయంలో తప్పు చేశాడన్నది నాని అభిమానుల వాదన. ఆ సినిమాలో మృణాల్‌తో నాని కెమిస్ట్రీ మిస్ మ్యాచ్ అయ్యిందని, నాని పక్కన మృణాల్ వయసు ముదిరిన పిల్లలా కనిపించిందన్న కామెంట్లు వినిపించాయి. జాన్వీ విషయంలోనూ అదే జరుగుతుందన్నది అభిమానులు బెంగపడుతున్నారు. మరి నాని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

# డార్లింగ్ కోసం ప్రియదర్శి పాట్లు



ఓవైపు హాస్య నటుడిగా సినీప్రియుల్ని నవ్విస్తూనే.. 'మల్లేశం', 'బలగం' వంటి విజయవంతమైన సినిమాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన.. నభా నటేశ్‌కు జోడీగా నటించిన చిత్రమే డార్లింగ్. అశ్విన్ రామ్ తెరకెక్కించిన ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, టీజర్, ట్రైలర్లతో అందరి దృష్టినీ ఆకర్షించింది. రాఘవ (ప్రియదర్శి) ఓ ట్రావెల్ ఏజెన్సీలో ఏజెంట్. అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని.. ఆమెతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలన్నది తన చిరకాల కోరిక. ఈ క్రమంలో తండ్రి (మురళీధర్ గౌడ్) చూసిన సైకాలజిస్ట్ నందిని (అనన్య నాగళ్ల)తో కలిసి ఏడడుగులు వేయడానికి సిద్ధపడతాడు. కానీ, ఆమె ఆఖరి నిమిషంలో ప్రేమించిన వాడితో వెళ్లిపోవడంతో.. ఆ పెళ్లి పీటలపైనే ఆగిపోతుంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన రాఘవ ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడతాడు. సరిగ్గా అప్పుడే ఆనంది (నభా నటేష్) అతని జీవితంలోకి ప్రవేశిస్తుంది. ఆమె పరిచయమైన కొద్ది గంటల్లోనే రాఘవ ప్రపోజ్ చేయడం.. ఆ వెంటనే పెళ్లి చేసుకోవడం చకచకా జరిగిపోతాయి. కాకపోతే తొలి రాత్రి రోజే ఆనంది చేతిలో చావు దెబ్బలు తింటాడు రాఘవ. దానికి ఆమె మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధ పడుతుండటమే కారణం. మరి దీనివల్ల రాఘవ ఎన్ని తిప్పలు పడ్డాడు. ఆనందిలో ఉన్న ఐదు పర్సనాలిటీస్ ఏంటి? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి. మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ నేపథ్యంలో ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో ఆ పాయింట్‌ను సీరియస్‌గా చూపిస్తే.. దీంట్లో మాత్రం దాన్ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశారు. భార్యతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలని కలలు కనే కుర్రాడి జీవితంలోకి అపరిచితురాల్లాంటి అమ్మాయి భార్యగా వస్తే ఏమైందనేది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. ఆరంభంలో కథను తాను అనుకున్నట్లుగా పూర్తిగా వినోదభరితంగా చూపించడంలో పైచేయి సాధించినా.. ద్వితీయార్ధానికి వచ్చేసరికి కథను భావోద్వేగభరితంగా నడిపించాలో.. వినోదాత్మకంగా చూపించాలో అర్థం కాక దర్శకుడు తడబడినట్లు అనిపిస్తుంది. దీనికి తోడు కథానాయిక పాత్రలోని సంఘర్షణను ప్రభావవంతంగా తెరపైకి తీసుకురాలేకపోవడం.. ఆమెకున్న సమస్యను పోగొట్టడానికి హీరో చేసే ప్రయత్నాలు సిల్లీగా మరీ సినిమాటిక్‌గా ఉండటం చిత్ర ఫలితాన్ని దెబ్బతీశాయి. ఈ సినిమా రాఘవ కోణం నుంచి వినోదాత్మకంగా ప్రారంభమైనా చివరికి అది కొనసాగలేదు. రాఘవ పాత్రలో ప్రియదర్శి చక్కగా ఒదిగిపోయారు. తనదైన కామెడీ టైమింగ్‌తో ఆద్యంతం నవ్వించే ప్రయత్నం చేశారు. దీంట్లో నభా నటేష్ ఐదు భిన్నమైన కోణాలున్న పాత్రలో కనిపించింది. ఆ పాత్రల్లోని వేరియేషన్స్‌ను తనదైన నటనతో చక్కగా చూపించింది. ఆమెకు.. దర్శికి మధ్య వచ్చే ఫన్నీ సీన్స్ బాగానే వర్కవుటయ్యాయి. కానీ, తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ అంతగా కుదర్లేదనిపిస్తురది. అనన్య నాగళ్ల, మురళీధర్ గౌడ్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి. సుహాస్, బ్రహ్మానందం, నిహారిక కొణిదెల తదితరులు అతిథి పాత్రల్లో తళుక్కుమన్నారు.

# రాజ్ తరుణ్ కొత్త సినిమా పురుషోత్తముడు




ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్‌చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటిస్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన-దర్శకత్వం: రామ్ భీమన.

# నితిన్ రాబిన్ హుడ్‌లో రాజేంద్రప్రసాద్

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం




వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ బాస్ శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేందప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నటకిరీటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన లుక్ షేర్ చేశారు. ఇందులో ఏజెంట్ జాన్ స్నోగా కనిపించబోతున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచె÷-లలెల్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచె÷-లలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ గ్లింప్స్ వీడియోలో నితిన్ చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా వెన్నెల కిశోర్ కీ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మి?స్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# మధ్యతరగతి ప్రజల జీవితమే... పేకమేడలు




నటుడు రాకేష్ వర్రే ఒక పక్క నటుడిగా సినిమాలు చేస్తూ, ఇంకో పక్క కొత్త టాలెంట్‌ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొత్తవాళ్ళకి అవకాశాలు ఇస్తున్నాడు. రాకేష్ వర్రే ఇంతకు ముందు 'ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాతో కథానాయకుడిగా విజయం సాధించాడు. తరువాత క్రేజీ యాంట్స్ అనే ఒక ప్రొడక్షన్ సంస్థని ప్రారంభించి నిర్మాతగా కూడా విజయం సాధించాడు. ఇప్పుడు మళ్ళీ నిర్మాతగా 'పేకమేడలు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో తమిళ నటుడు వినోద్ కిషన్ కథానాయకుడిగా నటిస్తే అనూష క్రిష్ణ అతనికి జంటగా నటించింది. నీలగిరి మామిళ్ల దర్శకత్వం వహించారు. లక్ష్మణ్ (వినోద్ కిషన్) ఇంజనీరింగ్ చదివాడు, పెళ్లయింది, బాబు కూడా వున్నాడు, కానీ భాద్యతలు లేకుండా ఎప్పుడూ మొబైల్‌లో పేకాడుతూ కాలం గడిపేస్తూ ఉంటాడు. పాపం భార్య కష్టపడి సంపాదించి ఇంటిలో దాచుకున్న డబ్బులు వెతికి మరీ తీసుకొని ఖర్చు పెట్టేస్తాడు. చేతిలో ఒక్క రూపాయి కూడా లేకుండానే, పెద్ద రియల్ ఎస్టేట్ డీల్ చేసేవాడిలా పోజులు ఇచ్చి ఒక్కసారిగా లక్షలు సంపాదించాలని అనుకుంటూ ఉంటాడు. ఆ కోవలోనే శ్వేత (రితికా శ్రీనివాస్) పరిచయం అవుతుంది, పరిచయం ఇంకాస్తా దూరం కూడా పోతుంది. ఇల్లు గడవడం కోసం భార్య వరలక్ష్మి (అనూష క్రిష్ణ) ఒక పోలీసాఫిసర్ ఇంట్లో పని చెయ్యడమే కాకుండా, కర్రీ పాయింట్ లాంటిది పెట్టి కష్టపడి డబ్బు సంపాదించాలి, కొడుకుని బాగా చదివించాలి అని అనుకుంటుంది. భార్య, బిడ్డ వారి గురించి ఆలోచన, భాద్యత లేని లక్ష్మణ్ తానొక పెద్ద వ్యాపారవేత్త అని చెపుతూ శ్వేత వెనకాల తిరుగుతూ ఉంటాడు. ఇంతలో అనుకోని సంఘటన ఒకటి జరుగుతుంది, లక్ష్మణ్ బండారం బయట పడుతుంది. శ్వేతకి, లక్ష్మణ్ కి మధ్య వున్న సంబంధం వరలక్ష్మి కి ఎలా తెలిసింది? తెలిసి ఆమె ఏమి చేసింది? శ్వేతకి లక్ష్మణ్ వ్యాపారవేత్త కాదన్న విషయం ఎలా బయటపడింది. భార్య భర్తల మధ్య చివరకి ఏం జరిగింది? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'పేకమేడలు' సినిమా చూడాల్సిందే. కొత్త టాలెంట్ కూడా ఈ చిన్న సినిమాలతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతూ వుంటారు. అలాంటి కోవలోకే వస్తుంది పేకమేడలు' అనే సినిమా. సమాజంలో జరిగే ఒక సంఘటనని ఆధారంగా చేసుకొని ఈ సినిమా కథని రాసుకున్నాడు. ఒక పెద్ద సినిమా బాగోలేకపోయినా, టికెట్ రేట్ ఎక్కువున్నా ప్రేక్షకుడు చూస్తాడు, కానీ వాటితోపాటుగా ఒక్కోసారి చిన్న సినిమాలని కూడా ప్రోత్సహించాలి. మొదటి సగం కొంచెం మామూలుగా వున్నా, రెండో సగం నుండి దర్శకుడు ప్రేక్షకుడిని కథలోకి తీసుకువెళతారు. భర్త వుద్యోగం చేస్తున్నాను అని భార్యని మభ్య పెట్టడం, మళ్ళీ కొన్ని రోజుల తరువాత వుద్యోగం లేదనటం, వాళ్ళిద్దరి మధ్య వాగ్యుద్ధం ఇవన్నీ సహజంగా చిత్రీకరించాడు దర్శకుడు. అలాగే కష్టపడకుండా ఏదో మాయమాటలు చెప్పి డబ్బు సంపాదించాలనుకునే లక్ష్మణ్ లు సమాజంలో ఎంతోమంది వున్నారు. అందుకే అతని పాత్ర ద్వారా చెప్పే సన్నివేశాలు ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి.

# టి-సిరీస్ కో ప్రొడ్యూసర్ క్రిషన్ కుమార్ కుమార్తె తీశా మృతి

ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ టి-సిరీస్ కో ప్రొడ్యూసర్ క్రిషన్ కుమార్ కుమార్తె తీశా(20) మరణించారు. ఆమె కొంతకాలంగా దీర్ఘకాల అనారోగ్య సమస్యలతో గురువారం చనిపోయినట్లు సమాచారం. సెప్టెంబర్ 2003లో జన్మించిన తీశా చాలా చిన్న వయస్సులోనే చనిపోవడంతో క్రిషన్ కుమార్ ఫ్యామిలీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.అయితే తీశా గత కొంతకాలంగా జర్మనీలో క్యాన్సర్ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. తీషా ఫ్యామిలీ ఆమెకు సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్సను అందించినప్పటికీ చనిపోవడంతో బాలీవుడ్ లో విషాదం నెలకొంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794